

అడవి జంతువు దాడిలో ఎనిమిది మేకల మృత్యువాత

నవతెలంగాణ - జడ్చర్ల టౌన్

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు రాజీవ్ నగర్ కాలనీలో నిన్నా రాత్రి గుర్తు తెలియని అడవి జంతువు మేకల మందపై దాడి చేయగా వాటిలో (8) మేకలు అక్కడిక్కడే మరణించాయి. గురువారం స్థానిక కౌన్సిలర్ దేశ వాలి సతీష్ కుమార్, సంఘటన స్థలాన్ని పరిశీలించి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి చెప్పడం జరిగింది. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంఘటన వివరాలను ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతూ ప్రభుత్వ సహాయం కోసం ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే మేకల యజమాని అశోక్ కు తన తక్షణ సహాయంగా రూ.25000/-లను ఎమ్మెల్యే ప్రకటించారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్

1

శుక్రవారం 3 మార్చి 2023

మహిళపై దాడి కేసు నమోదు

నవతెలంగాణ-గండీడ్

మండలంలోని కప్లాపూర్ గ్రామ శివారులో సంపల్లి గ్రామానికి చెందిన బెస్త అంజమ్మ పది ఎకరాల పొలం కొని ఎనిమిది ఎకరాలు సాగు చేసుకుంటూ మిగతా రెండు ఎకరాలు బీడుగా ఉంది. పొలం పక్క వారైనా భోగారం గ్రామస్తులు పొలంలోని చెట్లను నరికివేసి, తీసుకుపోతుండగా,మా పొలంలోని చెట్లను ఎందుకు నరికేసి తీసుకపోతున్నారని అడిగిన అంజలమ్మ పై నలుగురు మహిళలు దాడిచేశారు. అంజిలమ్మ ఫిర్యాదు మేర గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సైదయ్య తెలిపారు.

బండ బాదుడు

- పేదలపై బారాలు మోపుతున్న కేంద్రం
- గృహ వినియోగంపై రూ. 50
- వాణిజ్య అవసరాల గ్యాస్‌కు రూ.350
- ధరలు పెంచుతూ...సబ్సిడీ ఎత్తేసిన పాలకులు

ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మహిళలు

- తగ్గించకపోతే... పుట్టగతులుండవ్ : మహిళా సంఘాలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం పేదలపై మోపే బాదుడు మొదలయ్యింది. పేదలపై బారాలు తప్ప కేంద్రం ఒరగబెట్టిందేమి లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెండేళ్ల కాలంలో పెట్రోల్, డిజిల్ ధరలు పెంచి నడ్డి విరిచిన కేంద్రం ఇప్పుడు గ్యాస్ పెంపు చేసి పేదలకు భారంగా మారింది. గృహ వినియోగంపై రూ. 50లు, వాణిజ్య విని యోగంపై రూ. 350 లు పెంచింది. గతంలో కేంద్రం లో అధికారంలోకి వచ్చిన ఏ పార్టీ ఇంత దారుణంగా పెంచలేదని పలు పార్టీలు మహిళా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పెంచిన ధరలు తగ్గించకపోతే బిజేపికి పుట్టగతులుండవ్ అని హెచ్చరిస్తున్నారు.

సబ్సిడితో కూడిన వంట గ్యాస్ అందజేస్తామన్నారు. కట్టెలతో వంట చేసుకునే వారికి గ్యాస్ వినయోగం నేర్పించారు. కాలుష్య రహిత సమాజం కోసమంటూ... అడవుల రక్షణ కోసమే వంట గ్యాస్ వాడాలని చెప్పారు. పాలకుల మాటలు నమ్మి గ్రామీణ ప్రజలు 90 శాతం వంట గ్యాస్ ఉపయోగిస్తున్నారు. సబ్సిడీ ఉండటంతో ప్రజలు ఎక్కువ మంది గ్యాస్ కనెక్షన్‌లు తీసుకున్నారు.సబ్సీడీని ఎత్తేయడమేగాక రెండేళ్ల కాలంలో రూ. 5వందలకు పెంచారు. దీంతో గృహ వినియోగం కోసం రూ. 50లు వాణిజ్యం కోసం 350 పెంచారు. గృహ వినియోగం కోసం

మేము భారం బరించలేం

ఉమ్మడి జిల్లాలో నూటికి 90శాతం మంది పేదలే ఉన్నారు. కూలీ చేసుకొని జీవించే వారికి గ్యాస్ వంట నేర్పింది ప్రభుత్వమే. ముందు సబ్సిడీ ఇచ్చి తర్వాత ఎగనామం పెట్టారు. తీరా ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచి తీరని భారం మోపుతున్నారు. పేదలను కొట్టి పెద్దలకు పెట్టే బిజెపి ఉన్నంత కాలం ధరలు తగ్గవు.

కందికొండ గీత,
ఐద్వా జిల్లా కార్యదర్శి నాగర్‌కర్నూల్

పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కోరుతూ..వామ పక్ష ప్రజాసంఘాలతో పాటు యువ సైతం ఉద్యమాలకు సిద్దం అవుతోంది.దేశంలో పేదలు సమాన్య ప్రజల సమస్యలను గాలికి వదలి ఆధానీ వంటి పెద్దలకు పీఠం వేస్తున్నారని వారు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెట్రోల్, డిజిల్ ధరలు పెంచారు. ఇసారి గ్యాస్ ధరలు పెంచి ఊసురు తీస్తున్నారని రాజకీయ పార్టీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అందుకే శుక్రవారం డిల్లీ పెద్దలకు దిమ్మె తిరిగేలా ఆందోళలను చేయాలని పట్టుబడుతున్నారు.. మొన్నటి వరకు కేంద్రం పేదలకు బద్రత కల్పించే ఎల్ఐసి, పోస్టల్, రైల్వే, బీఎస్ఎన్ఎల్ విమాన యానం వంటి ప్రధాన రంగాలను అమ్ముకుంటున్న కేంద్రం ఈసారి వంట గ్యాస్ పై దృష్టి పడిందని అందకే కేంద్రం పై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పలు పార్టీలు పిలుపునిస్తున్నాయి.

వాడుతున్న గ్యాస్‌ను పెంచడం వల్ల పేదలు, కూలీలు, చిరుద్యోగులు మహిళలు ఇబ్బందులు పడతారు. ఆర్థిక సామర్థ్యం పెంచకుండా సిలిండర్ ధరలు పెంచడం వల్ల పేదలు తిరిగి వంట కలప వాడే అవకాశాలున్నాయి. ముఖ్యంగా హోటళ్లు, కంపెనీలు, రెస్టారెంట్లు ఇలా వాణిజ్య అవసరాల కోసం వాడే గ్యాస్ ధరలు పెంచడం వల్ల అనేక మంది వినియోగ దారులపై ధరల బారం పడే అవకాశాలున్నాయి.

కేంద్రం పేదల ప్రభుత్వం కాదు

మేము మొదటి నుండి చెబుతూనే ఉన్నాం. బీజేపీ పేదల పార్టీ కాదని పేదలపై బారాలు మోపే విదంగా డిజిల్, పెట్రోల్ ధరలు పెంచారు. ఇప్పుడు గ్యాస్ ధరలు పెంచబోతుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మకానికి బెడుతున్న బిజేపి.ఇక సమాన్యుల బతుకులపై భారాలు మోపుతుంది.

నిర్మల, అచ్చంపేట గృహిణి

చెక్కులు,డిడీలను వారంలోపే జారీ చేయాలి

- ఎస్సీ,ఎస్టి విద్యార్థుల ఉపకార వేతనాల బ్యాంకు ఖాతాల జమ చేయాలి
- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ ఆదేశం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద బడ్జెట్ మంజూరై లబ్ధిదారుల ఎంపిక సైతం జరిగిన చోట బ్యాంకుల ద్వారా అందించే డిడి ,చెక్కుల విషయంలో జాప్యం చేయవద్దని ,మంజూరైన వాటికి వారంలోపు డీడిలు చెక్కులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక ఆదేశించారు. గురువారం అయన తహసిల్దార్ లు, రెవెన్యూ అధికారులతో పలు రెవెన్యూ అంశాలపై తన క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఇసుక జరిమానాలపై సమీక్షిస్తూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలని ,ఈ విషయాన్ని తహసీల్దార్లు వారి స్థాయిలో ప్రతివారం సమీక్షించాలని ,పట్టుబడిన ఇసుకను ప్రభుత్వ పనులకు ఉపయోగించాలని ఆదేశించారు. కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ కింద దరఖాస్తులు ఎక్కువ రోజులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని, పెండింగ్ లో ఉన్న వాటన్నింటిని పరిష్కరించాలని ,మంజూరైన కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు, డిడిలు జారీ చేయడంలోబ్యాంకులు జాప్యం చేస్తున్నాయని,ఎట్టి పరిస్థితులలో వారం రోజుల్లో డీడీలు, చెక్కులు జారీ చేసే విధంగా ఆయా బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలని ఆదేశించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలమంజూరుకై స్టూడెంట్స్ ఎక్కువగా ఉన్నచోట బ్యాంకులు తక్కువగా ఉండడం, బ్యాంకులు ఎక్కువగా ఉన్నచోట విద్యార్థులు లేకపోవడం వంటి కారణాలవల్లవిద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ,అలా కాకుండా మొత్తం విద్యార్థులను ఆయా బ్యాంకు బ్రాంచ్ ల వారిగా విభజించి వారందరికీ సకాలంలో బ్యాంకు ఖాతా ప్రారంభించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు ,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ, హౌసింగ్ఈ ఈ వైద్యం భాస్కర్ ఏడి మైన్స్ విజయ్ కుమార్ఎల్ డి ఎం కే భాస్కర్ తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు

శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చెయ్యాలి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

సాత్విక్ అనే విద్యార్థి మరణానికి కారణమైన శ్రీ చైతన్య కళాశాల సీజ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహకార దర్శి రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా నర్సింగి లోని శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో స్వాతిక్ అనే విద్యార్థి యజమానుల వేధింపుల వల్ల ఆత్మహత్య చేసుకోవడం జరిగింది విద్యార్థి మృతికి కళాశాల యజమాన్యం బాధ్యత వహించాలని అలాగే కార్పొరేట్ విద్యాసంస్థ శ్రీ చైతన్య నారాయణ లాంటి విద్యాసంస్థలను గుర్తింపును వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు .టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్పొరేట్ విద్యాసంస్థలు ఉండయని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్వయాన చెప్పడం జరిగింది. ఇప్పటికే అనేక వేధింపులతో విద్యార్థినిలు విద్యార్థులు ఆత్మహత్యలకు కళాశాల యజమాన్యులు బాధ్యత వహించాలని చనిపోయిన విద్యార్థికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కళాశాల పైన రాష్ట్రంలో ఉన్నటువంటి శ్రీ చైతన్య బ్రాంచ్లను వాటి గుర్తింపు లను రద్దు చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే.లక్ష్మణ్ జిల్లా నాయకులు కృష్ణ. శేఖర్. నరసింహ. పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోనే 2 లక్షల రుణమాఫీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణంలో హాత్ సే హాత్ జోడో యాత్ర 11వ వార్డు పాత పాలమూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏక కాలంలో రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తెలిపా. పేదల సొంతింటి కోసం ఇంటి నిర్మాణానికి కోసం రూ. 5 లక్షలు ఇస్తామని తెలిపారు. గత కాంగ్రెస్ పార్టీ ఆయాయంలో ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించిన ఈ పథకానికి రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం ఇస్తామన్నారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని వారు ప్రకటించారు. ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ ప్రణాళికను, రాహుల్ గాంధీ గారి సందేశాన్ని గడపగడపకు చేరవేసే ఉద్దేశంతో తలపెట్టిన హాత్ సే హాత్ జోడో యాత్ర లో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజల కష్ట, సుఖాలను తెలుసుకుంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ పర్యటించి పేద ప్రజలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబెదుల్లా కొత్వాల్ గారు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు వినోద్ గారు, సంజీవ్ ముదిరాజ్ గారు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ గారు, వివిధ విభాగాల కాంగ్రెస్ అధ్యక్షులు, టౌన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు 11వ వార్డ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత యాదవ మహాసభ నూతన కార్యవర్గం ఎన్నిక

బాలానగర్ : బాలానగర్ మండల అఖిల భారత యాదవ మహాసభ నూతన కార్యవర్గం గురువారం పూర్తిస్థాయి కమిటీని జడ్చర్ల నియోజకవర్గ అధ్యక్షుడు మేకల శ్రీశైలం యాదవ్ ప్రకటించారు. ఉపాధ్యక్షులు డి నంసింహ యాదవ్ కేతిరెడ్డిపల్లి , కే మల్లేష్ యాదవ్ మోతి ఘనపూర్ టి రాజు చిన్న రేవెల్లి ప్రధాన కార్యదర్శి పి మహేష్ యాదవ్ అమ్మపల్లి, కార్యదర్శులు ఏ అంజయ్య యాదవ్ గౌతపూర్.,2 సి ప్రేమ్ కుమార్ యాదవ్ ఉడితాల్. 3 ఎం శ్రీశైలం యాదవ్ బాలనగర్ కోశాధికారి డి రాఘవేందర్ యాదవ్ కేతిరెడ్డిపల్లి. కార్యవర్గ సభ్యులు జె శ్రీశైలం యాదవ్ గుండేట్ , ఎం రాజేష్ యాదవ్ అమ్మపల్లి, కే యాదయ్య, పెద్దరేవల్లి , ఈ లక్ష్మయ్య యాదవ్ తిమ్మారెడ్డిపల్లి, రాజశేఖర్ యాదవ్ బోడ జానంపేట ,లింగం యాదవ్, సూరారం, శివయాదవ్, అమ్మపల్లి , శంకర్ యాదవ్ శేరిగూడెం 9 ఎస్ పాండు యాదవ్ చిన్నరేవెల్లి నియమించినట్లు మండల అధ్యక్షులు సాటి శ్రీనివాస్ యాదవ్ మరియు కురువ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు.

పంచాయతీ కార్మికులకు సేఫ్టీ పరికరాలు పంపిణీ

బాలానగర్ : బాలానగర్ మండల కేంద్రంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గురువారం గ్రామ కార్యదర్శి జగన్ నాయక్ సర్పంచ్ భర్త తిరుపతి పంచాయతీ కార్మికులకు సేఫ్టీ పరికరాలు గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. వృత్తిలో ఉన్నప్పుడు సేఫ్టీ పరికరాలను వాడుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

మా ఆచారాలకు విరుద్ధంగా శ్మశానవాటిక వద్దు



జడ్చర్ల : తమ ఆచారాలకు విరుద్ధంగా మోడరన్ శ్మశాన వాటికంటూ తమ కాలనీలలో నిర్మించొద్దని బాదేపల్లి హరిజనవాడ కాలనీవాసులు స్థానిక తహసీల్దార్ లక్ష్మీనారాయణ మున్సిపల్ కమిషనర్ షేక్ మహమూద్లకు వినతి పత్రం అందజేశారు. గురువారం అధికారులను కలిసిన వారు మాట్లాడుతూ గత ఏడాది స్మశాన వాటిక నిర్మాణం కోసం వస్తే అప్పుడు కలెక్టర్‌గారితో పాటు కమిషనర్ తాసిల్దార్లకు వినతి పత్రాలు అందజేశారు. తిరిగి ఏడాది తర్వాత మళ్లీ అదే స్థలంలో కొందరు నాయకుల ప్రోత్సాలంతో మాడ్రన్ స్మశాన వాటికను నిర్మిస్తామంటూ అధికారులు వస్తున్నారని దళితుల శ్మశాన వాటికలు మా ఆచారాలకు విరుద్ధంగా శ్మశాన వాటిక నిర్మించొద్దంటూ వారు వేడుకున్నారు. దళితులు ఎవరైన చనిపోతే కాల్చారని కేవలం పూడిచిపెడతారని పేర్కొన్నారు. కానీ ఇక్కడ అధికారులు కొందరు నాయకులు అత్యదునిక సదుపాయాలు కలిగిన శ్మశాన వాటిక పేరుతో మా ఆచారం మంట కలపడంతో పాటు అన్ని మతస్తులను కులస్తులను ఇక్కడ కాల్చడం, చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే వెనుకబడిన కులాలుగా మగ్గుతున్న తమ ఇండ్ల మధ్యలో ఇలా శ్మశాన వాటికల పేరుతో మా భూమిని తయారు చేయొద్దని వారు విజ్ఞప్తి చేశారు. అధికారులు తమను కాదని శ్మశాన వాటిక చేపడితే పెద్దఎత్తున ఉద్యమాలు చేపడ్తామనివారు హెచ్చరించారు. కార్యక్ర మంలో స్థానికులు పురుషోత్తం, వంశీ,బాలరాజ్, రవికిశోర్, మల్లేష్, శివ,సుంకసారి బుచ్చిలింగం, శివకుమార్ పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్



మహబూబ్ నగర్ హోంగార్డ్ ఆర్గనైజేషన్ నుండి ట్రాన్స్కో లో విధులు నిర్వహిస్తూ హార్ట్ అటాక్ తో చనిపోయిన హెూంగార్డ్ షేక్ ఖాదర్ చనిపోయారని తెలిపారు. ఫామిలీ షహీన్ బేగం గారికి, హెూంగార్డ్ వెల్ఫేర్ ఫండ్ నుంచి .15,000/- చెక్ ని జిల్లా ఎస్పీ కె. నరసింహ అంది ంచారు. కార్యక్రమం నందు రిజర్వు ఇన్స్పెక్టర్ (హెూంగార్డ్స్) అప్పలనాయుడు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

బాలానగర్ : రాజాపూర్ మండలంలో కుచేర్కల్ గ్రామంలో గుళ్ల కొండలయ్య (60) ఆకస్మతుగా గురువారం మరణించారు.మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధారాణి ఆనంద్ గౌడ్, ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం, వార్డ్ మెంబెర్స్ , శివలింగం,మల్లేష్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేణు గౌడ్, కృష్ణయ్య, పాండురయ్య గ్రామ అధ్యక్షుడు నాగేశ్వర్, బైరమోని కృష్ణయ్య, నర్సింహులు, గోవర్ధన్, వెంకటేష్, అభిజ్ఞాన్ గౌడ్, యువసేన సభ్యుల, పాల్గొన్నారు.

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని మల్లేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన అల్లే చెన్నమ్మ(65) అనారోగ్యంతో మృతి చెందారు. వారి మృతికి సంతాపం ప్రకటించి, అంత్యక్రియలకు ఆర్థిక సాయంగా యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, అల్వాల శ్రీశైలం, చెన్నారెడ్డి, రాములు, ఆవ, లింగం, శ్రీశైలం, అల్లే యాదయ్య,, శంకరయ్య, వాడికే నర్సింలు, యాదయ్య, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాది సంక్షేమం వారిది వినాశనం : మంత్రి

నవ తెలంగాణ మహబూబ్ నగర్



రాష్ట్రంలో బీఆర్ ఎస్ పార్టీ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుంటే కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజల వినాశనాన్ని కోరుకుంటుందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పెరిగిన గ్యాస్ ధరలపై సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో తలపెట్టిన భారీ ధర్నాలో పెద్ద ఎత్తున హాజరైన మహిళలు, పార్టీ నేతలు, కార్యకర్తలు యువకులతో కలిసి పాల్గొన్నారు. పేదలను తీవ్రంగా అన్యాయానికి గురి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంత్రి నల్ల దుస్తులను ధరించారు. మంత్రి మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఒకేసారి అధికారంలోకి వచ్చాయని... సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చి దేశంలోని తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. ప్రధాని మోడీ మాత్రం తాము ఇచ్చిన ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల హామీ, నల్లధనం దేశానికి తిరిగి తీసుకువచ్చి ప్రతి పేదవాడి ఖాతాలో రూ.15 లక్షల రూపాయల జమ చేస్తామనే హామీ నెరవేర్చకుండా మోసం చేశారని, రూ. 400 సిలిండర్ ధరను రూ.1200 చేశారని విమర్శించారు. పెట్రోలు డీజిల్ ధరలను కూడా రాత్రికి రాత్రి పెంచుకుంటూ పోతున్నారని ఇలా అయితే పేదల బతుకులు ఏం కావాలని మంత్రి శ్రీనివాస్ గౌడ్ కేంద్రాన్ని ప్రశ్నించారు. మహిళా దినోత్సవం వరకు గ్యాస్ ధరలను తగ్గించకుంటే కేంద్రంపై పోరాటం మరింత ఉధృతం అవుతుందని ఆయన హెచ్చరించారు. అవసరం అయితే లక్షలాదిమంది మహిళలతో రైళ్లలో ఢిల్లీకి పోయి ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. పెరిగిన గ్యాస్ ధరలు తగ్గించే వరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు కల్పించే వరకు, పేదల ఖాతాల్లో రూ. 15 లక్షలు జమ చేసే వరకు, గ్యాస్ ధరలు తగ్గించేంతవరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. రెండు కోట్ల ఉద్యోగాలిస్తామన్న ప్రధాని మోడీ... ఉన్న ఉద్యోగాలన్నీ పీకేస్తున్నాడన్నారు. ఎల్ఐసి నుంచి రూ. 50 వేల కోట్లు అదానీ సంస్థల్లో పెట్టుబడులు పెట్టించి ఇప్పుడు ఆ నిధులన్నీ తిరిగిరాని పరిస్థితి తీసుకు వచ్చారన్నారు. అంబానీతో కేంద్ర ప్రభుత్వ చీకటి ఒప్పందాల వల్ల పేదలు ఆ సంస్థలో పెట్టుబడిగా పెట్టిన సుమారు రూ.12 లక్షల కోట్లు ఆవిరయ్యాయని తెలిపారు. పేదలను దోచి అదానీకి పెడుతున్నారని అన్నారు. దేశం పరువు ప్రతిష్టల్ని మంటగలిపిన అదానీపై అంత ప్రేమ ఎందుకని... ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మంత్రి ప్రశ్నించారు.అనంతరం మహిళలతో కలిసి అక్కడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు మంత్రి భారీ ర్యాలీలో పాల్గొన్నారు. దారి పొడవునా కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. పేదలపై భారం మోపిన కేంద్రం పై తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, డిసిసిబి వైస్ చైర్మన్ కొరమోని వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రహమాన్, జిల్లా గొర్ల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్న యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, ప్రధాన కార్యదర్శి వినోద్, ఎంపీపీ సుధా శ్రీ, జడ్పిటిసిలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీలకు న్యాయం జరిగే వరకు పోరాటం

- వంట వార్పుతో అంగన్వాడీలు నిరసన



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐసిడిఎస్ వ్యవస్థను పూర్తిగా పతనం చేసే కుట్ర చేస్తుందని సిఐటియు రాష్ట్ర నాయకులు కే గోపాల్ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి ఆరోపించారు. గురువారం స్థానిక మున్సిపల్ టౌన్ హాల్ ఆవరణంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యతో పాటు మధ్యతరగతి పేద మహిళలకు నిరంతరం ఆరోగ్యం కోసం సేవలు చేస్తున్న అంగన్వాడి వ్యవస్థను ఈ ప్రభుత్వం దురుద్వేషం తోటి బడ్జెట్లో నిధులు తగ్గించి క్రమేన నిర్వహించే కుట్ర చేస్తుందని ఆరోపించారు. అంగన్వాడీల వ్యవస్థను నష్టం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకు వస్తున్న నూతన విద్యా విధానం రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. కనీస వేతనాలు నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలని ఐసిడిఎస్ నష్టం కలిగించే నూతన విద్యా విధానం చట్టం రద్దు చేయాలని, బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి జీవితంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లగా గుర్తించి హెల్పర్లుగా నియమించాలి, అంగన్వాడీలపై వేధింపులు సంబంధంలేని పనులు అధికారుల ఒత్తిడి ఆపాలని ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, ఐసిడిఎస్ కు అధిక బడ్జెట్ కేటాయించి పటిష్టంగా కొనసాగించాలని, జీవో నెంబర్ 14, 19 లను వెంటనే ఉపసంహరించాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు అంగన్వాడీ వర్కర్లు అనేక పోరాటాలు చేసి కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు ఆయాలతో కలసి గడియారం చౌరస్తా పాత బస్టాండ్ బోయపల్లి గేట్ తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్పలత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రమాదకరమైన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకించాలని అంగన్వాడీల సమస్యల్లో రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయాలని పేర్మనెంట్ కనీస వేతనం పెన్షన్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత లాంటి సౌకర్యాలు కల్పించాలని ఏళ్ల తరబడి పెండింగ్ ఉన్న టి ఏ డి ఏ లు ఇతర బిల్స్ చెల్లించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అధ్యక్ష కార్యదర్శులు భరత్ ప్రశాంతా హాజరై మద్దతు తెలిపారు

ధరణి,ఉపాధి హామీ కూలీల పెంపు పై అధికారులు దృష్టి సారించాలి

- జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్

నవతెలంగాణ- బాలానగర్.



ధరణి కార్యక్రమం కింద భూముల క్రయవిక్రయాలకు దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ ల కోసం రాని లబ్దిదారులను ఫోన్ ద్వారా పిలిపించి మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ రవి నాయక్ అన్నారు గురువారం బాలానగర్ మండల కేంద్రంలో తహసిల్దార్ అభివృద్ధి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. త్వరితగతిన రిజిస్ట్రేషన్లు చేసుకునే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ జి .రవి నాయక్ బాలానగర్ తహసీల్దార్ శ్రీనివాసులు ఆదేశించారు. ముందుగా తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ కార్యాలయంలోని అన్ని స్టాఫ్ రూమ్ లను, రికార్డు రూమ్ ను తనిఖీ చేశారు. వర్షపు నీరు రికార్డు రూమ్ రూఫ్ ద్వారా గది లోకి దిగుతుండడాన్ని గమనించిన కలెక్టర్వర్షపు నీటి వల్ల రికార్డులు తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధరణి పోర్టల్ లో ఎన్ని రిజిస్ట్రేషన్లు పెండింగ్ లో ఉన్నాయని అడగగా ,గడచిన రెండున్నర సంవత్సరాల నుండి 230 రిజిస్ట్రేషన్లు పెండింగ్లో ఉన్నాయని ,అమ్మకదారులు, కొనుగోలుదారులు దరఖాస్తు చేసుకున్న తర్వాత రిజిస్ట్రేషన్లకు రానందున పెండింగ్లో ఉన్నట్లు తహసిల్దార్ శ్రీనివాస్ కలెక్టర్ వివరించారు. ముఖ్యంగా మూడు గ్రామాలకు సంబంధించి సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు.వారి పూర్వీకులకు సంబంధించిన ఆస్తులపై సమస్యలు ఉన్నాయని తహసీల్దార్ తెలిపారు. అమ్మకం దారులు, కొనుగోలుదారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పెండింగ్ రిజిస్ట్రేషన్లన్నీ క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది గదులను, అకౌంట్ సెక్షన్ ను తనిఖీ చేసిన అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం 1516 పని దినాలు ఉండగా, ఈ సంవత్సరం కేవలం 1300 పనిదినాలు అయ్యాయని, అందువల్ల పని దినాల సంఖ్యను పెంచాలని, ఈ విషయంపై ఎంపీడీవో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.రాజాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని అభివృద్ధి కార్యాలయాన్ని పరిశీలించారు అనంతరం జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులతో ముచ్చటించారు. బాలనగర్ తహసీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్ణారావు మండల అధ్యక్షురాలు కమల జీసీసీ చైర్మన్ వాల్యా నాయక్ మాజీ ఎంపీటీసీ బాలు నాయక్ మాజీ ఎంపీటీసీ బాలయ్య తదితరులు ఉన్నారు రాజాపూర్ తహసిల్దార్ రామ్ భాయ్ అభివృద్ధి అధికారి లక్ష్మీదేవి తోపాటు పలువురు కలెక్టర్ వెంబడి ఉన్నారు.

ఆడకూతరు పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రాజాపూర్

రాజాపూర్ మండలం లోని కల్లేపల్లి గ్రామపంచాయతీకి చెందిన కారే సాయిలు యాదవ్ కుమార్తె సౌందర్య వివాహానికిరూ. రూ. 10 వేలలు యువసేన సభ్యుల ద్వారా ఆర్థిక సహా యన్ని యువ నేత చించోడ్ అభిమన్యు రెడ్డి అందించారు. రాఘవపూర్ గ్రామపంచాయతీకి చెందిన ఆకుల ఆంజనేయులు గారి కుమార్తె అలావేలు వివాహానికి కార్యక్ర మంలో కల్లేపల్లి బి.ఆర్. ఎస్ గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్, బండ శ్రీను ఎంపీటీసీ రఘు నందన్, రాంగోపాల్, ప్రతాప్,అశోక్,శివ, శ్రీకాంత్, మల్లేష్, బండ శ్రీకాంత్, కృష్ణ, మధుకిరణ్, శివ, సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ప్రియాంక చిరంజీవి, యువసేన నాయకులు గుళ్ల మల్లేష్, లక్ష్మయ్య, ఆకుల రాములు, రామస్వామి, సురేష్, మల్లేష్,పాల్గొన్నారు.



ప్రేరణ తరగతులను పరిశీలించిన డీఈఓ

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, అమరచింత జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలను జరుగుతున్న ప్రేరణ తరగతులను జిల్లా విద్యాధికారి రవీందర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు రానున్న పదో తరగతి పరీక్షలకు సంసిద్ధులు కావాలని, అమూల్యమైన సమయాన్ని వృధా చేయకుండా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు బాలరాజు సంతోష్ విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

చిన్నంబావి : శ్రామిక వికాస కేంద్రం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో 9,10వ,తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రామిక వికాస కేంద్రం మండల కో ఆర్డినేటర్ మీసాల మహేష్ మాట్లాడుతూ కోర్సు, కెరీర్ ఎంపికలను జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవడం ముఖ్యమన్నారు. 10వ తరగతి పూర్తయిన తర్వాత విద్యార్థులు 2 సంవత్సరాల కోర్సు ఇంటర్మీడియట్, ఎంట్రన్స్ ద్వారా పాలిటెక్నిక్ కోర్సులలో మెకానికల్, ఆటోమొబైల్, సివిల్, కెమికల్స్ మరియు కంప్యూటర్ వంటి పాలిటెక్నిక్ కోర్సులను చదివే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎస్ఓ రమాదేవి, శ్రామిక వికాస కేంద్రం కమ్యూనిటీ ఆర్గనైజర్ హైమావతి విద్యార్థినిలు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

- అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజనేయులు
- రెండో రోజు కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె

నవతెలంగాణ - వనపర్తి

కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వనపర్తి జిల్లా గౌరవ అధ్యక్షులు పుట్ట ఆంజ నేయులు డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ అంగ న్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సమ్మె గురువారం రెండోరోజు కొనసాగింది. సమ్మెలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ మినీ వర్కర్స్ ఈరోజు రాత్రి అక్కడే బస చేయనున్నట్లు యూనియన్ నాయకులు తెలిపారు. 36 గంటల పాటు ధర్నా కొనసాగుతుందన్నారు.ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 584 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని 1160 మంది టీచర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు ధరవంతులకు అనుకూలంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల ను రద్దు చేయాలని కోరారు. ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ఐసీడీఎస్ స్కూల్‌కు నష్టం కలిగించే నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి, కర్ణాటక ,పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలలో అంగన్వాడీలకు అందించే సౌకర్యాలు తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షురాలు శారద అధ్యక్షత వహించారు. ఈ



కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, గోపాలకృష్ణ , శ్రీహరి తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు టీ. కవిత, జిల్లా కోశాధికారి రాధా, వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి, ఆత్మకూరు ప్రాజెక్టు నాయకులు నాగేంద్రమ్మ, వెంక టేశ్వరమ్మ ఈశ్వరమ్మ, ఇందిరా, చంద్రమ్మ, సుమతి, వనపర్తి ప్రాజెక్టు కార్యదర్శి సుమతీ, మయూరి, రమాదేవి ,సీఐ టీయూ జిల్లా నాయకులు డీ. కురుమయ్య,ఎస్. రాములు పాల్గొన్నారు.

ప్రభుత్వ విధానాలు దేశానికే ఆదర్శం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవ తెలంగాణ - వనపర్తి :

తెలంగాణ ప్రభుత్వం విధానాలు దేశానికి ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో పెబ్బేరు రహదారిలో సింజెంటా కంపెనీ సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన వే సైడ్ మార్కెట్‌ను సింజెంటా గ్లోబల్ సీఈఓ మిస్టర్ హెరిక్, భారతదేశ ప్రతినిధులు సుశీల్, ఫణీంద్రలతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విధా నాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. భవిష్యత్ లో ప్రపంచానికి భారతదేశం అన్నం పెడ్తుందని తాను బలంగా విశ్వసిస్తున్నానన్నారు. రైతు లకు లాభం కోసం వేసైడ్ మార్కెట్‌ను నిర్మించామని పేర్కొన్నారు. పెరు గుతున్న అవసరాలకు అనుగుణంగా వనపర్తిలో వసతులు కల్పిస్తున్నా మనిఅన్నారు. వినియోగదారుల సౌకర్యం కోసం టాయిలెట్లు, ఆయాలు, ఆటస్థలాలు, లాన్, పార్కింగ్ వంటివి ఏర్పాటు చేస్తామని అన్నారు. దేశంలో నూతన ఆలోచనతో ఏర్పాటు చేసిన ఏకైక వేసైడ్ మార్కెట్ వనపర్తిలో ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమన్నారు.ఈ సందర్భంగా సీజెంటా కం పెనీ ప్రతినిధులకు మంత్రి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో వనపర్తిలో మహిళా వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేశామన్నారు. వనపర్తిలో వ్యవసాయ కళాశాల భవన నిర్మాణం కోసం సింజెంటా కంపెనీ సహకారం అందించాలని కంపెనీ ప్రతి నిధులను కోరారు. రైతులకు ఎంతో లాభం చేకూర్చే వేసైడ్ మార్కెట్ ను నిర్మించి ఇచ్చిన సింజెంటా కంపెనీకి మరోసారి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల ఆదాయం, సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. రైతులకు లాభం చేకూర్చే ందుకు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణమవుతున్నదన్నారు. వేసైడ్ మార్కెట్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, మార్కెటింగ్ వ్యవసాయ శాఖ అధికారులు ఇతర శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పనులను వెంటనే పూర్తిచేయాలి



వీపనగండ్ల : మండలంలోని కల్వరాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పనులను ఎంపీడీవో కథలప్ప ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అవగాహన



వీపనగండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో డాక్టర్ వంశీకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమయం వస్తున్న సందర్భంలో విద్యార్థినులు మానసిక ఒత్తిడికి లోనయ్యే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న, వైద్య సిబ్బంది ,అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రేరణ తరగతులు

వీపనగండ్ల : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. మండలంలోని కల్వరాల గ్రామాల్లోని జెడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు గురువారం ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ ప్రేరణ తరగతులకు ఆయా గ్రామాల్లోని 68 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కథలప్ప మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ ఉత్తీర్ణత శాతం సాధించాలని కోరారు. ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ పరీక్ష సమయం సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు పదికి పదిశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, సుజాత భానుచందర్, గోపాల్ నాయక్, కేశవులు , శ్రీధర్ రెడ్డి , సీఆర్పీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మైనింగ్ లీజును వెంటనే రద్దు చేయాలి : సీపీఎం

వనపర్తి : వనపర్తి జిల్లా కొత్తకోట మండలం ఆవిడబాకుల గ్రామ శివారులోని పులిగుట్ట మైనింగ్ లీజును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమ్మడబాకుల శివారులోని పులిగుట్ట మైనింగ్‌ను 2018 సంవత్సరంలో 32 ఎకరాల 16 గుంటల పరిధిలోని పులిగుట్ట మైనింగ్ తోముకునేందుకు శివ లీల కన్ స్ట్రక్షన్ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం లీజుకి ఇచ్చిందన్నారు. అప్పట్లో ఆ కంపెనీ మైనింగ్ పనులు చేపట్టిందన్నారు. ఆ తర్వాత 2021లో శివ లీల కంపెనీ నుంచి మల్లికార్జున్ పేరుపైన మళ్లీ లీజుకు తీసుకున్నారన్నారు. ఆ తర్వాత హైదరాబాద్ కు చెందిన ఎస్ వీ రెడ్డికి లీజును అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందన్నారు. అయితే ప్రభుత్వం ఇచ్చిన మైనింగ్ లీజుకు కనీసం గ్రామ పంచాయతీ తీర్మానం కూడా లేదని అన్నారు. ఇక్కడ మైనింగ్ పనులు చేపట్టడం వల్ల గ్రామస్తులకు విద్యార్థులకు తీరని నష్టం జరుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ అనుమతి లేకుండా మైనింగ్ చేపట్టడం సరికాదని అన్నారు.అంతేకాకుండా పులిగుట్ట సమీపంలోనే రేణి గుంట రిజర్వాయర్ ఉందని, ఆ రిజర్వాయర్ నుంచి 12 గ్రామాలకు నీరు అందిస్తున్నట్టు తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న కాలంలో 200 ఎకరాల భూమిని సేకరించి, పరిహారం అందించి ఏను గుంట రిజర్వాయర్ నిర్మాణం జరిగిందన్నారు. దీని చుట్టుపక్కల గ్రామాలకు ఎంతో ఉప యోగకరంగా ఉందన్నారు. మైనింగ్ పనులు చేప ట్టడంవల్ల పొల్యూషన్ కారణంగా నీరు కలుషితమవు తుందన్నారు.స్థానికులు వ్యతిరేకిస్తున్న పులిగుట్ట మైనింగ్ లీజును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు



చేయా లని డిమాండ్ చేశారు. రిజర్వాయర్కు అమడ పాకుల గ్రామానికి తీవ్ర నష్టం కలిగిస్తున్న పులిగుట్ట మైనింగ్ను వనపర్తి జిల్లా కలెక్టర్ వెంటనే సందర్శించి, పనులను నిలుపుదల చేయాలని ఆయన కోరారు. గ్రామస్తులకు నష్టం కలిగిస్తున్న ఈ లీజును వెంటనే రద్దు చేయకపోతే గ్రామస్తులకు మద్దతుగా సీపీఎం జిల్లా కమిటీ పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

ఏడో వార్డులో 'కంటివెలుగు'



ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీలో భవన నిర్మాణ కార్మిక సంఘ భవ నంలో ఏడో వార్డులో గురువారం కంటివెలుగు శిబిరాన్ని నిర్వహి ంచారు.ఈ సందర్భంగా మున్సి పల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్, వార్డు కౌన్సిలర్ నాగలక్ష్మి నాగేంద్రం మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వైద్య సిబ్బంది సామ్రాజ్యలక్ష్మి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ అలీ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

బ్యాంకు పథకాలపై కళాజాత



ఆత్మకూరు : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆత్మకూరు బ్రాంచ్ ఆధ్వర్యంలో బ్యాంకు ఆఫీసులో వివిధ పథకాలపై కళా జాత నిర్వహించారు. బ్యాంకు పథకాలు, బ్యాంకులో ఉండే సామాజిక భద్రత పథకాలపై ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సైబర్ నేరాలపై ప్రజలకు అర్థమ య్యేటట్లు నాటక రూపకంగా వివరించారు.ఈ కార్యక్రమానికి బ్యాంకు మేనేజర్ నవీన్ కుమార్, ఫీల్డ్ అధికారి ఇంద్రారాణి, క్యాషియర్ అభినయ్ ,సీసీ అన్వర్ ,బ్యాంకు మిత్రకిరణ్, మల్లేష్, కళాజాత బృందం సభ్యులు విజయ్, మెజీషి యన్ డప్పు ప్లేయర్, తేజ,పొదుపు

వచ్చే ఎన్నికల్లో రావుల పోటీ చేయాలని తీర్మానం

వనపర్తి : 2023 శాసనసభ ఎన్నికల్లో వనపర్తి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా రావుల చంద్రశేఖర్‌రెడ్డి పోటీ చేయాలని తెలుగుదేశం పార్టీ వనపర్తి పట్టణ కమిటీ ఏకగ్రీవంగా తీర్మానించింది. గురువారం తెలుగు దేశం వనపర్తి పట్టణ కమిటీ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర నాయకులు బీ. రాములు మాట్లాడుతూ వనపర్తిలో జరుగుతున్న అరాచక, అవినీతి పాల నతో ప్రజలు విసుగుచెందారని అన్నారు.అభివృద్ధితో పాటు రెండింతలు అవినీతి పెరిగి పోయిందని నందిమల్ల అశోక్ చెప్పారు. ఇదే తీర్మానాన్ని అన్ని మం డల కమిటీలు ఆమోదించి రాష్ట్ర కమిటీకి పంపాలని సమావేశం కోరింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వెంకటయ్య యాదవ్, నందిమల్ల శారదా, సయ్యద్, మీల్, దస్తగిరి, ఎం.డీ.గౌస్ పట్టణ నాయకులు ఆవుల శ్రీను, కాగితాల లక్ష్మన్న, హెూటల్ బలరాం, వహీద్, ఖాదర్, డీ.బాలరాజు, కొత్త గొల్ల శంకర్, అనీల్, నందిమల్ల వెంకటయ్య, గంధం, కృష్ణయ్య, రాజు, పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



పెద్దమందడిలో..

పెద్దమందడి/ కొత్తకోట : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం.. పెద్దమందడి, కొత్తకోట మదనాపురం, మండలాల్లో జోరుగా కొనసాగుతున్నది. ఇందులో భాగంగా గురువారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కేజీబీవీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగ సమస్యలపై పనిచేస్తున్న ఏకైక సంఘం పీఆర్‌టీయూటీఎస్ అని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారానికి మహబూబ్‌నగర్ - రంగారెడ్డి - హైదరాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేజీబీవీ టీచర్లకు త్వరలోనే స్కూల్ అసిస్టెంట్ స్కేల్‌ను అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఆయా కార్యక్రమాల్లో వనపర్తి జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ రావు, మండల అధ్యక్షుడు శివారెడ్డి, ప్రధాన కార్య దర్శి రాజేష్, జిల్లాశాఖ బాధ్యులు రణధీర్, సురేంద్రనాథ్, ప్రసాద్,నితిన్, సాయి, కుమార్ , జిల్లా గౌరవ అధ్యక్షులు సూర చంద్రశేఖర్,, స్టేట్ అసోసియేట్ అధ్యక్షులు జనుంపల్లి భక్తరాజ్,రాష్ట్ర కార్యదర్శులు సునీల్ కు మార్,సంబారి బాలరాజు, లక్ష్మయ్య ,కొత్తకోట మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గౌరవ అధ్యక్షుడు మిద్దె సత్యనారాయణ,జల్లి గోవిందు,మదనాపూర్ మండల అధ్యక్ష ప్రధాన,కార్యదర్శులు పత్లావత్ వెంకటేష్ నాయక్,సంధ్య ఆంజనేయులు, రామచంద్రయ్య వివిధ పాఠశాలల పెద్దసంఖ్యలో పాల్గొన్నారు..



కొత్తకోటలో..

పెంచిన ధరలను తగ్గించాలి : ఐద్వా

- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల

నవ తెలంగాణ - వనపర్తి

పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని అఖిల భారత మహిళ సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ నగర్ కాలనీలో గురువారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను కేంద్రప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక గ్యాస్ ధరలు రూ.400 నుంచి రూ.1200కు వచ్చిందన్నారు. సంవత్సరానికి రెండు ,మూడు సార్లు పెరగడం ద్వారా మునిగే నక్కపై తాటికాయ పడ్డట్టు ప్రజలపై భారాలు మోపడం సరికాదన్నారు. సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్యాస్ ధరలు పెరగడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరుగుతాయని పేర్కొన్నారు. రోజువారి కూలీ చేసుకున్నటువంటి ప్రజలకి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. పెంచిన ధరలను కేంద్రం వెంటనే తగ్గించాలని, లేనిపక్షంలో దశలవారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ , సువర్ణ ,వినీషా ,జయమ్మ ,నారమ్మ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల : పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ఆంజనేయులు అన్నారు. మండలంలోని గోవర్ధనగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ కూడలి అంబేద్కర్ చౌరస్తా ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ రాజధానిలో ఢిల్లీలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కార్మికుల కూలీలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు మధుగం శీను, బిచ్చన్న, బి. కృష్ణయ్య గణేష్ బాలచంద్రుడు , లక్ష్మి , హనుమంతు ,చాంద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో ..

పాన్‌గల్ : గ్యాస్ సిలిండర్‌ను రూ.500లకే ఇవ్వాలని,పెంచిన ధరను తగ్గించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.శ్రీరామ్ డిమాండ్ చేశారు. సిలిండర్ ధరల పెంపునకు నిరసనగా గురువారం వనపర్తి జిల్లా పానగల్ మండలం కేతేపల్లి బస్టాండ్ గ్రామపంచాయతీ ఎదుట కట్టెల పొయ్యి, ఖాళీ సిలిండర్‌తో నిరసన, అరగంట రాస్తారోకో చేపట్టారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాం 2014 వరకు రూ.410లు ఉన్న సిలిండర్ ధర



ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ రూ.1,153 పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీలను ఎత్తివేశారని విమర్శించారు. ఉజ్వల పథకం కింద కేంద్రం ఇచ్చిన సిలిండర్లకు కూడా రూ.900లు చెల్లించలేక కట్టెలపొయ్యి వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర రాష్ట్రాలలో ఎన్నికలు ముగియగానే రూ.50లు పెంచి పేదలను నట్టేట ముంచుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్‌పై సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి డంగు కుర్మయ్య, వార్డుసభ్యుడు పెంటయ్య, నాయకులు మాల కుర్మయ్య, కురువ హనుమంతు, చిన్న కుర్మయ్య, కోటయ్య, చంద్రయ్య, రాముడు, నరసింహ, ఎల్లయ్య , మహిళలు చెన్నమ్మ శంకరమ్మ నరసమ్మ లక్ష్మీదేవమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నిరసన..

ఆత్మకూర్ : కేంద్రప్రభుత్వం సిలిండర్ ధరను పెంచడాన్ని నిరసిస్తూ.. బీఆర్ఎస్ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం ఆత్మకూరులోని గాంధీ చౌక్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిలిండర్లు ఏర్పాటు చేసి మోడీ ఫోటోలను ఏర్పాటు చేసి మహిళలు గాజుల దండ వేసి నిరసన వ్యక్తం చేశారు. సిలిండర్ ధరను వెంటనే తగ్గించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకూ.. ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, కౌన్సిలర్లు రామకృష్ణ ,చెన్నయ్య, పీఏసీఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి ,లక్ష్మీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు జానక రాములు, ఎస్సీ సేల్ నాయకులు కర్రే శ్రీను, సర్పంచ్ తుకారం నాయక్ ,బీఆర్ఎస్ నాయకులు గడ్డమీద శ్రీనివాసులు, అనీల్ గౌడ్ , విరేశలింగం, విష్ణువర్ధన్ రెడ్డి, ఏటి లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.



పాన్‌గల్‌లో..



వీపనగండ్లలో..



ఆత్మకూరులో..

పీఆర్సీ కమిషన్‌ను నియమించాలి

ఆత్మకూరు : పీఆర్సీని అమలు చేయాలని, పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించాలని తెలంగాణ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్ కుమార్, జిల్లా అధ్యక్షులు మహి పాల్ రెడ్డి, ఆర్ శ్రీనివాసులు ఉపాధ్యాయులను కోరారు. హైదరాబాద్- రంగారెడ్డి-మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆత్మకూరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల సాధనకు సుదీర్ఘ అనుభవం ,అంకితభావంతో సేవచేసే డాక్టర్ కాటేపల్లి జనార్ధన్‌రెడ్డికి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఆత్మకూర్, అమరచింత, మస్తిపురం, జూరాల ,ఈ, నాగల్‌కడ్మూర్, ఆత్మకూరులోని కేజీబీవీ పాఠశాలలో ఎన్ని కల ప్రచారం నిర్వహించినట్లుపేర్కొన్నారు.కార్యక్రమంలో సురేష్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.





పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత
- అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్



నవతెలంగాణ – కందనూలు

కేంద్ర ప్రభుత్వం మరొకసారి పేద ప్రజలపై గ్యాస్ ధర పెంపుతో ప్రజలపై భారాలు వేసిందని ఇప్పటికే పెంచిన భారాలతో తట్టుకోలేని ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతుంటే మరొకసారి గ్యాస్ ధరలు పెంచడం మోడీ ప్రభుత్వానికి తగదని తీవ్రంగా మండిపడ్డారు ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పెంచిన గ్యాస్ ధరలపై నిరసన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎనిమిది సంవత్సరాల కాలంలో ఇప్పటికే దాదాపుగా 26 సార్లు పెంచిన గ్యాస్ ధరలు మళ్ళీ మళ్లీ పెంచడం పేద ప్రజల యొక్క ఆర్థిక అవసరాల పైన దెబ్బకొట్టడమేనని ఆమె అన్నారు. అందులో భాగంగా యూపీఏ ప్రభుత్వం ఉన్నప్పుడు 500 రూపాయలు ఉన్న సిలిండర్ ధర ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని మూడింతలు చేసి ప్రజల పైన తీవ్రమైన భారాలు మోపిందన్నారు. ఇప్పటికైనా పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ వెంకటమ్మ కృష్ణమ్మ, తాహేర బేగం, అమన బేగం భార్గవి, కృష్ణవేణి పాల్గొన్నారు

అచ్చంపేట రూరల్ : పేద ప్రజల కోసం ఉజ్వల పథకం ద్వారా సిలిండర్లు అందిస్తున్నామని చెప్పి వంట గ్యాస్ ధరలు రోజు రోజుకి పెంచుతున్నారని మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ ఎద్దేవా చేశారు. గురువారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వంటగ్యాస్ ధరలు పెంచుతున్న కేంద్రం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఖాళీ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యుల నడ్డి విరిచేల గృహవసర, వాణిజ్య వినియోగ సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం మోయలేని భారాన్ని మోపిందని మండిపడ్డారు. పెరుగుతున్న నిత్యావసర, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, కౌన్సిలర్ రమేష్ రావు, నాయకులు రాజేశ్వర్ రెడ్డి, పర్వతాలు ముదిరాజ్, బి ఆర్ ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు పులిజాల రమేష్, లోక్య నాయక్, మహిళలు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలకు వ్యతిరేకంగా ధర్నాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గణేష్ రావు మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఈ నాగరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ల ధరను 450 రూపాయల నుంచి నేడు 1,110 రూపాయల వరకు పెంచిందని ఇలాగే పెంచుతూ పోతే సామాన్య ప్రజలకు పెనుగా పెను భారంగా మారుతుందన్నారు. వెంటనే పెంచిన ధరలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, మహిళలు ఉన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

నవ తెలంగాణ- కందనూలు

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు పోలింగ్ నిర్వహణ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ మోతిలాల్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మైక్రో అబ్జర్వర్లు, పి.ఓ లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో పిఓలు మైక్రో అబ్జర్వర్లు (సూక్ష్మ పరిశీలకులు) పాత్ర ప్రధానమైనదని పేర్కొన్నారు. మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్, అసిస్టెంట్ కమిషనర్ ప్రభుత్వ పరీక్షలు వారు ప్రొజెక్టరు ద్వారా శిక్షణ ఇవ్వగా అదనపు కలెక్టర్ మరింత విశ్లేషించి అవగాహన కల్పించారు. ప్రతి పి.ఓ ఎన్నికల నిర్వహణ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. మొదలుకొని పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం, పోలింగ్ నిర్వహణ ప్యాకింగ్ వరకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మాస్టర్ ట్రైనర్ రాజశేఖర్, పిఓలు, మైక్రో అబ్జర్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ 2023 డైరీ ఆవిష్కరణ



కందనూలు : నాగర్ కర్నూల్ ఏరియా హాస్పిటల్ సూపరిడెంట్ రఘు చేతుల మీదుగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం 2023 డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లా డుతూ సమాజంలో తరతరాలుగా వస్తున్న అంతరాలు తొలగిపోయి ఆర్థికంగా సామాజికంగా ప్రజలందరూ అభివృద్ధి చెందినప్పుడే ఈ సమాజం ముందుకు పోతుందన్నారు.కేవీపీఎస్ దళిత గిరిజన చట్టాలతో డైరీ తీసుకరావడం అభినందనీయమని డాక్టర్ రఘు అన్నారు. అనంతరం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న మాట్లాడుతూ సామాజిక ప్రజాస్వామిక హక్కులు అనేకం మన దేశ రాజ్యాంగం కల్పించిన హక్కులను బిజెపి కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని తీసేయాలని ఆలోచనతో రోజురోజుకు మత ఘర్షణలు సృష్టిస్తుందన్నారు. కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. కేవీపీఎస్ జిల్లాలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్మించి ఫలితాలు సాధించిన సంస్థగా నిలిచిందన్నారు. . గత 15 ఏళ్లుగా కేవీపీఎస్ ముద్రిస్తున్న డైరీ మహనీయుల జీవిత చరిత్రలతో పాటు అనేక చట్టాలు జీవోలు పొందుపరచడం జరిగిందన్నారు. డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం

కందనూలు : ఎస్సీ వర్గీకరణ కోసం ఎంతోమంది మాదిగలు అమరులయ్యారని, వారి ఆత్మకు శాంతి కలగాలంటే, ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్ లో బిల్లు పెట్టి చట్టబద్ధ కల్పించాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రాము మాదిగలి పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అంబేద్కర్ విగ్రహం ముందు. లిమాదిగ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. కల్మూరి రాములు మాదిగలి లిమాట్లాడుతూ మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవ సందర్భంగా మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే వచ్చే పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధ కల్పించాలని, లేనియెడల బిజెపి నాయకులు అడుగడుగునా అడ్డుకుంటామని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి దండోరా మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి.నాగర్ కర్నూల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బాకీ రేణుక, ఎల్లపోగు,చందు., పోతుగంటి రామకృష్ణ, సురేష్, బాలస్వామి, పాదాల హుస్సేన్ తెలంగాణ దండోరా నాయకులు, పాల్గొన్నారు.

భూసార పరీక్ష పై అవగాహన

కందనూలు : నాగర్ కర్నూల్ జిల్లా మండల పరిధిలోని బొందలపల్లి పల్లి గ్రామం లో రావెప్ విద్యార్థిని లు (ప్రియాంక, ఉష శ్రీ, శ్రీలేఖ, ప్రవల్లిక, ఇంద్రాణి, విజయ మేరి) భూసార పరీక్ష పై అవగాహన కలిపించారు. దీనితో పాటుగా రైతు వివరాలను కూడా పంపాలి. ఇందులో రైతు పేరు, గ్రామం ,మండలం, సర్వే నెంబరు ,గత మూడు సంవత్సరాలుగా పండించిన పంటలు దాని యొక్క దిగుబడి ,ప్రస్తుత రైతు పండించిన పంట యొక్క వివరాలను పంపారు. ఈ కార్యక్రమం లో పాలుగొన్న రైతులు విష్ణు వర్ధన్ రెడ్డి, నారా యణరెడ్డి, చిన్నపర్వత రెడ్డి, రామచంద్రారెడ్డి మరియూ 10-15 తధితరులు పల్గున్నారు..

ఎంపీడీవో సన్మానం

వెల్దండ : వెల్దండ నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసుల ను గురువారం గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతుల నాయక్ ఆధ్వర్యంలో గిరిజన సంఘం నాయకులు ఘనంగా శాలువతో ఘనంగా సన్మానించారు. వెల్దండ మండల అభివృద్ధికి పార్టీలకతీతంగా పనిచేయాలని ఎంపీడీవో కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు లక్ష్మణ్ నాయక్ , జయరాం నాయక్ , వెంకట్ రామ్ నాయక్ , మైపాల్ నాయక్ , శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డి చెరువులో పందులను తొలగించండి

నవతెలంగాణ - కొల్లాపూర్

నాగిరెడ్డి చెరువులో పందులను చెరువుల నుండి తొలగించాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కొల్లాపూర్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు వి సుధాకర్ పిట్టల సుధాకర్ గురువారం పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలోని నాగిరెడ్డి చెరువు లో పందుల గుంపును చెరువులో చుట్టూ కంచ కట్టి పందులు పెంచుతూ ఉన్నారని వ్యర్థ పదార్థాలు వాటిక హారంగా వేస్తూ మలవిసర్జన చేస్తూ చెరువు నీటిని కలుషితం చేస్తున్నారని తెలిపారు. అందువల్ల చేపలు వ్యాధుల బారిన పడి చనిపోతాయన్నారు. ఆ చేపలను ప్రజలకు విక్రయిస్తే రోగాల బారిన పడే అవకాశం ఉందని చేపలు చనిపోతే తీవ్ర నష్టం మత్స్యకారులకు వాటిల్తోందని వారికి తెలిపారు. వ్యర్థ పదార్థాలు వేయకుండా పందులను అక్కడి నుండి తొలగించాలని కమిషనర్ కు తెలిపారు. మత్స్యకారులు రాజు బాలచంద్రుడు చంద్రయ్య రామయ్య వెంకటేశు బిచ్చన్న బాలరాజు తదితరులున్నారు.

జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు పదవ తరగతి వరకు ఉచిత విద్య అందించడానికి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు అన్నారు. టీయూడబ్ల్యూజే-హెచ్143 రాష్ట్ర సహాయ కార్యదర్శి అబ్దుల్లా ఖాన్,జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు, ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కానాపురం ప్రదీప్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డిఇఓ గోవిందరాజులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని మండలాలలో జర్నలిస్టుల కుటుంబాలలోని ఇద్దరు పిల్లలకు ఉచితంగా విద్య అందించే విధంగా సర్క్యులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే-హెచ్143జిల్లా, తాలూకా, మండల నాయకులు ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ -నారాయణపేట టౌన్

కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో గురువారం మున్సిపల్ అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా నుండి వీరా సారక్క చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఇరువైపులా వైకింగ్ ట్రాక్ మురుగు కాల్వల ఏర్పాటు పనుల్లో వేగవంతం చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ఆస్తి పన్ను వాణిజ్య పన్నులను వసూలు చేయాలని సూచించారు. ఐ డి ఎస్ ఎమ్ టీ బకాయిలు వసూలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటికి డిజిటల్ నేమ్ప్లింగ్ నమోదు చేయాలన్నారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగాంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సునీత, ఏ ఈ మహేష్, యూసుఫ్, అజీమ్ ,రవితేజ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు

మూఢనమ్మకాలపై అవగాహన

నవ తెలంగాణ- కృష్ణ

ప్రజలు సామాజిక అంశాలైనా మూఢనమ్మకాలు, అంటరానితనం, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సీసీ కెమెరాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని కృష్ణ ఏఎస్ఐ వెంకటయ్య అన్నారు. కృష్ణ మండలంలోని ఐనాపూర్ గ్రామంలో గురువారం పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్యా నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు బుక్లెట్స్ పంపిణీ

నవతెలంగాణ -నర్వ

మండల పరిధిలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం నర్వ ఎం ఆర్ సి లో ఆయా పాఠాలల ఉపాధ్యాయులకు సి ఆర్ పి లు నర్సింహులు,రోజా లు పంపిణీ చేశారు.ఆయా పాఠశాల ఉపాధ్యాయులు షార్ట్కట్ బుక్లెట్స్ ను విద్యార్థులకు అందజేశారు.

కంటివేలుగును సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



నవ తెలంగాణ- బిజినేపల్లి

మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతములో 18 సంవత్సరాల వయస్సు దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం బిజినేపల్లి మండలంలోని వెలుగొండ గ్రామ పంచాయతిలో నిర్వహిస్తున్న కంటివేలుగు పరీక్షల శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఒక్కరు మిగిలిపోకుండా ప్రతి ఒక్కరినీ వైద్య శిబిరానికి తీసుకువచ్చి పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వెలుగొండ గ్రామంలో 3974 మంది 18 సంవత్సరాల వయస్సు దాటిన వారు ఉండగా ఇక్కడ వైద్య శిబిరం ప్రారంభమై 3 రోజులు అవుతుందన్నారు. ఈ రోజు వరకు 570 మందికి గ్రామంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 40 శాతం మందికి కంటి సమస్యలు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. కంటి పరీక్షల విషయంలో కానీ, కంటి అద్దాల విషయంలో క్వాలిటి కంట్రోల్ డి.డి.యం ద్వారా ఎప్పటికప్పుడు తనిఖీలు జరగాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిని ఆదేశించారు. విరిగిపోయిన అద్దాలు ఉంటే పక్కకు పడేయాలని ఎట్టిపరిస్థితిలో ను వాటిని ఇవ్వవద్దని ఆదేశించారు. గురువారం 161 మంది వెలుగొండ వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నట్లు గుర్తించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 2,28,430 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ఇందులో 24, 424 మందికి దగ్గరి చూపు అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన మొత్తం 50 కంటివేలుగు వైద్య బృందాలు నిరాటంకంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాయని తెలియజేసారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సుధాకర్ లాల్, గ్రామ సర్పంచ్ కురువమ్మా, బిజినేపల్లి తహిసిల్దార్ అంజిరెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

విద్యలో వెనుకబడిన పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

నవతెలంగాణ- బిజినేపల్లి.

విద్యలో వెనుకబడిన పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అన్నారు. గురువారం మధ్యాహ్నం బిజినేపల్లి మండలం వెలుగొండ గ్రామంలో పర్యటించి మన ఊరు మనబడి పనులను పరిశీలించడంతో పాటు విద్యార్థులతో ముచ్చటించి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. వెలుగొండ ప్రాథమిక పాఠశాల మన ఊరు మన బడి కింద ఎంపిక అయినప్పటికిని ఇప్పటి వరకు కేవలం ఫ్యాన్లు, ఇతర విద్యుత్ పనులు జరిగినట్లు గుర్తించారు. ఉపాధి హామీకింద చేపట్టాల్సిన పనులను త్వరగా చేపట్టాలని , ఇప్పటి వరకు జరిగిన పనులకు ఎక్కడ బిల్లుల సమస్య ఉత్పన్నం కాలేదన్నారు. ఎస్ఎంసి చైర్మన్‌తో మాట్లాడి ప్రహరీ, మరమ్మతులు, మరుగుదొడ్లు, పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని అప్పుడే ఫర్నిచర్ , డ్యూయల్ డెస్క్, గ్రీన్ బోర్డు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. అనంతరం 4,5వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. తొలిమెట్టు కార్యక్రమం కింద ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారో ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టి వారికి కృత్యాధార పద్ధతిలో బోధించాలని సూచించారు. లైబ్రరీ పుస్తకాలు ఏమిస్తున్నారు పిల్లలు చదువుతున్నారా వాటిని అని ఆడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలకు మరోమారు వస్తానని అప్పటివరకు సి.డి. గ్రేడ్ పిల్లలను ఏ.బి గ్రేడ్ కు తీసుకురావలని గణిత ఉపాధ్యయురాలుని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, డా. సుధాకర్ లాల్, తహసిల్దార్ అంజిరెడ్డి, సర్పంచ్ కురువమ్మా ఉపాధ్యాయులు కలెక్టర్ వెంట ఉన్నారు.

ప్రభుత్వంపై సమరానికి సిద్ధమవుదాం

- జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ



నవ తెలంగాణ- కందనూలు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ రంగంలో పనిచేస్తున్న 70 వేల మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ ఉద్యోగ భద్రత కనీస వేతనం 26,000 తదితర సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 72 గంటల సమ్మెలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పీడీ కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహించి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి అంగన్వాడి జిల్లా ప్రధాన కార్యదర్శి పార్వతమ్మ మాట్లాడుతూ మార్చి. ఒకటి. రెండు. మూడు. తేదీలలో ఐసిడిఎస్ రక్షణ అంగన్వాడి ఉద్యోగుల సాధన కోసం జరుగుతున్న 72 గంటల సమ్మెలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో వందలాదిమంది అంగన్వాడి టీచర్లు ఆయాలు సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీగా బయలుదేరి పీడి కార్యాలయం ముందు వంటావార్పు నిర్వహించారు. ప్రభుత్వం పైన పోరుకు సిద్ధమని చెప్పడం జరిగింది అంగన్వాడి వ్యవస్థ ఏర్పడి 65 సంవత్సరాల దాటుతున్న అందులో పని చేసే ఆయాలకు కానీ టీచర్లకు గానీ ఎలాంటి సౌకర్యాలు లేకపోవడం పాలకుల యొక్క పనితీరుకు నిదర్శనమని ఆమె అన్నారు 2017 ఎన్నికలకు ముందు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీను కూడా ఇప్పటివరకు నెరవేర్చలేదని ఆమె అన్నారు మరొకవైపు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడి టీచర్లకు గ్రాటిట్యూ చెల్లించాలని ఆదేశాలు ఇచ్చిన ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోని పాలకులు వారితో వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆ ఆమె అన్నారు. మరొకవైపు సమాన పనికి సమాన వేతనం ఇండియన్ లేబర్ ఆర్గనైజేషన్ పెరుగుతున్న ధరలతో సమానంగా వేతనాలు ఇవ్వాలని చెప్తున్నా ఇవేమీ పట్టించుకోవడంలేదని ఆమె అన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఒక్కరోజు కనీస వేతనాన్ని 175 రూపాయలు నిర్ణయించడం కార్మిక వ్యతిరేక ప్రభుత్వమని ఆమె ఈ సందర్భంగా అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడకపోతే రాబోయే రోజుల్లో ప్రభుత్వం పైన సమర పోరుకు సిద్ధమని ఆమె సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షుల వర్ధన్ పర్వతాలు జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ఉపాధ్యక్షులు మల్లేష్ జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్ అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ ఐద్వా జిల్లా కార్యదర్శి కే గీత ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా కార్యదర్శి చంద్రకళ సువర్ణ నర్మదా వెంకటమ్మ యాదమ్మ బాలకృష్ణ విజయలక్ష్మి కృష్ణవేణి అంజనమ్మ కౌసల్య జయమ్మ సుచిత్ర యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేయాలి: ఏఐఎస్ఎఫ్

నవ తెలంగాణ- కందనూలు

ఇంటర్ విద్యార్థి సాత్విక్ ఆత్మహత్యకు శ్రీ చైతన్య కళాశాలనే కారణం శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేయాలి అని నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు, ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో లక్ష్మణాచారి భవన్ సిపిఐ జిల్లా ఆఫీసులో సమావేశం నిర్వహి ంచారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాట్లాడుతున్న ఆత్మహత్యకు కారణమైన శ్రీ చైతన్య కళాశాలలో సీజ్ చేయాలని విద్యార్థి కుటుంబానికి న్యా యం చేయాలని గురువారం నిరసన చేశా మన్నారు. విద్యార్థికి న్యాయం చేయాలని రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కొసిరెడ్డి మణికంఠ, పుట్ట లక్ష్మణ్ కళాశాల ముందు ధర్నాకు దిగారు. వారిని పోలీసులు అక్రమంగా అడ్డుకొని అరెస్టు చేశారని గుర్తుచేశారు. రంగారెడ్డి జిల్లా నర్సింగ్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థి సాత్వికకు అధ్యాపకులు, వార్డెన్ సిబ్బంది కొడుతూ ఇబ్బందులకు గురిచేయడాన్ని భరించలేక మంగళవారం రాత్రి తరగతి గదిలోనే ఉరి వేసు కున్నది విద్యార్థి ప్రాణపాయ స్థితిలో ఉన్నప్పటికీ సిబ్బంది ఆస్పత్రికి తీసుకొని పోలేదన్నారు. కళాశాలలో అధ్యాపకులు, వార్డెన్ విచారక్ష రహితంగా విద్యార్థిపై దాడులు చేస్తున్నారని, బయటకి చెప్తే పరీక్షలు రాయనీయం అని భయపెడుతున్నట్టు కళాశాల విద్యార్థులు చెబుతున్నారు, కార్పొరేట్ శ్రీ చైతన్య నారాయణ విద్య సంస్థలను వేధింపులకు ఎందరో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్న ఇంటర్ బోర్డు పట్టించు కోవడంలేదని మండిపడ్డారు, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కార్పొరేట్ విద్యాసంస్థలను నిషేధిస్తామని చెప్పిన కేసిఆర్ ఇప్పుడు కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ లక్షల రూపాయలు దోచుకుంటున్న పట్టించుకోవడం లేదు అన్నారు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికైనా శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలను తెలంగాణ నుంచి నిషేధించాలని డిమాండ్ చేశారు, అనంతరం నిరసన కార్యక్రమాన్ని పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు స్టీఫెన్, తరుణ్, వరుణ్, చిన్న, మల్లికార్జున్, రాము, అరవింద్, రాజు, పాల్గొన్నారు

ఆర్థిక సహాయం అందజేత..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని రాచూర్ గ్రామానికి చెందిన బైండ్ల శ్రీరాములు కుటుంబం ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ యువ నాయకులు గున్నెళ్ల శ్రీనివాస్.శ్రీరాములు కుటుంబానికి ఆర్థిక సహాయంతో పాటు 50 కిలోల బియ్యం అందజేశారు.శ్రీరాములు కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ నాకు తోచిన సహాయ సహకారాలు భవిష్యత్తులో కూడా అందజేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగయ్య శంకర్ జయరాం రమేష్ ముదిరాజ్ శ్రీహరి బాలలింగం రాములు లక్ష్మయ్య రఘు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కంటి వెలుగు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం గురువారం కొనసాగినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల వైద్యాధికారి డాక్టర్ స్వప్న తెలిపారు. మండల పరిధిలోని గుమ్మకొండ నేరేళ్లపల్లి బాజీపూర్ గ్రా మాలలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రా మాలలోని కంటి వెలుగు కేంద్రాలకు 421 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని 48 మందికి కంటి అద్దాలు అందజేశామని మరో ఎనిమిది మందికి కంటి ఆపరేషన్ కి రెఫర్ చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ గ్రా మాలల్లో కంటి వెలుగు పరీక్షలు పూర్తయిన వెంటనే మరో మూడు గ్రామాలల్లో నిర్వహిస్తామని డాక్టర్ స్వప్న తెలిపారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు ఆస్పత్రి క్షేత్రస్థాయి సహాయకులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామానికి చెందిన కస్తాల శ్రీపతిరావు ఆకస్మిక మృతి చెందగా విషయం తెలిసిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి గ్రామానికి వెళ్లి మృతిని పార్థిక దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను అడిగి విషయాలు తెలుసుకుని, కుటుంబ సభ్యులకు రగడ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి నాగరాజు, పెదకార పాముల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పెద్దకొత్తపల్లి మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, సోమిశెట్టి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవ తెలంగాణ -వెల్దండ

వెల్దండ మండల కేంద్రంతో పాటు తిమ్మనోనిపల్లీ గ్రామాలలో గురువారం గొర్రెలకు,మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమం చేపట్టారు.ఈ సంధర్బంగా సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, పశు వైద్య అధికారి శ్యామ్ సుందర్ లు మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం మూగ జీవాలు ఆరోగ్యవంతంగా వుండాలని ప్రతి సంవత్సరం గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ కార్యక్రమం చేపడుతుందని అన్నారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు యెన్నం ఉమ,జ్యోతి ఉప సర్పంచ్,నిరంజన్, పాల శీతలీకరణ అధ్యక్షులు యాకూబ్,పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి,నర్సింహ,ఫణీందర్ రెడ్డి,శ్రీనివాసులు, తిరుపతయ్య బాలు,విజయేందర్,విశాల్ పాల్గొన్నారు.

పోషకాహార సలహా సూచన కేంద్రం ప్రారంభం

నవ తెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని ఖానాపూర్ గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం మరియు రావే ఫ్ విద్యా ర్థుల ఆధ్వర్యంలో పోషకాహార సలహా మరియు సూచన కేంద్రం ప్రారంభించారు. అనంతరం జోత్స్న గృహ విజ్ఞాన శాస్త్రవేత్త మాట్లాడుతూ జీవనశైలి మరియు అధునాతన సాంకేతిక దృశ్య ఇలాంటి మార్పులు మనం ప్రతిరోజు తీసుకుని ఆహారంలో సంభవించాయో ప్రస్తావిస్తూ మెరుగైన ఆరోగ్యానికి కావలసిన ఆహారపు అలవాట్లను ఎటువంటి మార్పును తీసుకోవచ్చు తెలిపారు. అలాగే ప్రతిరోజు కూరగాయలు ఆకుకూరలు పండ్లు వంటి పోషక విలువలు మరియు చిరుధాన్యాల ఆవశ్యకతను వాటితో చేసుకోవలసిన అనేక విలువ ఆధారిత ఉత్పత్తుల గురించి వివరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం పాలెం ప్రోగ్రాం కోఆర్డినేటర డాక్టర్ టి ప్రభాకర్ రెడ్డి, కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ బి రాజశేఖర్ డాక్టర్ ఓశైల డాక్టర్ ఆదిశంకర్ ,గ్రామ సర్పంచి సితార వార్డ్ మెంబర్లు ,60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట మండల పరిధిలోని అభంగాపూర్ గ్రామం లోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులే ఉపాధ్యా యులుగా మారి స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించు కున్నారు. తమ తోటి విద్యార్థులకుపాఠాలు బోధించారు. హెడ్మాస్టర్ లక్ష్మీనా రాయణ, ఎం ఈ ఓ శిరీష, విద్యార్థులు ఉపాధ్యా యులుగా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అంబర్నాథ్, ఉపాధ్యాయులు సాయికిరణ్ ,పుష్ప, చైతన్య పాల్గొన్నారు.

జిల్లా మైనార్టీ కన్వీనర్‌గా మొహమ్మద్ అమీర్ బిన్ ఉమర్ బస్రావి నియామకం

మక్తల్ : బహుజన సమాజ్ పార్టీ నారాయణపేట లిజిల్లా మైనార్టీ కన్వీనర్‌గా మొహమ్మద్ అమీర్ బిన్ ఉమర్ బస్రావి నియామకం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మొహమ్మద్ అమీర్ బిన్ ఉమర్ బస్రావిలి గారిని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర మైనార్టీ కన్వీనర్స్ అబ్రార్ హుస్సేన్ ఆజాద్‌లి,మౌలానా షఫీ మసూది ఆధ్వర్యంలో గౌరవ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లి బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారాయణపేట జిల్లా మైనార్టీ కన్వీనర్‌గా మొహమ్మద్ అమీరు బిన్ ఉమర్ బస్రావిని నియమిస్తున్నట్లు తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- జెడ్పీటీసీ గవిని జ్యోతి

నవతెలంగాణ - నర్వ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ జ్యోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి సూచించారు. గురువారం పెద్ద కడ్మూర్ గ్రామంలోని కంటివెలుగు కేంద్రాన్ని సందర్శించి పజలకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. డాక్టర్లకు పలు సూచనలను చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశం లో ఎక్కడ లేని విధంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి సేవలు అందించడం జరుగుతుందన్నారు. కొంతమంది కంటి అద్దాలను అందజేశారు.



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యం

నవ తెలంగాణ - ఊట్కూర్

విద్య, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం పీఆర్‌టీయూతోనే సాధ్యమని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమలాకర్‌రావు అన్నారు. గురువారం మండలంలోని బిజ్వార్ , పులిమామిడి , ఊట్కూర్ లోని జెడ్పీ హెచ్ ఎస్ లో పీఆర్టీయూటీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము లో విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కేవలం పీఆర్‌టీయూతోనే సాధ్యమన్నారు .గత 50సంవత్సరం లు గా ఉపాధ్యాయుల సంక్షేమ ము కోసం ఎన్నో జీవోలు సాధించిన సంఘము పీఆర్టీయూటీఎస్ అన్నారు. కార్యక్రమంలో.జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం లక్ష్మారెడ్డి, మండలం అధ్యక్షులు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి భాస్కర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి,బాబు,వరుణ్, ఆనంద్,సత్యపాలు ,చంద్ర శేఖరయ్య, శ్రీనివాసులు, ప్రతాప్, రాములు, నరేష్ ,ఆనంద్ ,మోహన్ రావు, ధనుంజయ, నర్సింహులు, సురేష్, రాములు, సభా సుల్తానా, రమాదేవి, హఫీజ బేగం, కేజీబీవీ ఎస్ఓ లక్ష్మి, ఉపాధ్యాయులు నర్మద,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎన్ రెడ్డిని గెలిపించాలి

- జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు శేఖర్ కృష్ణారెడ్డి , నరసింహ

నవ తెలంగాణ - మక్తల్

గత అనేక సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలతో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యల పరిష్కారం కోసం ఏవీఎన్ రెడ్డి మాత్రమే ప్రభుత్వాన్ని నిలదీయగలరని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శేర్ కృష్ణారెడ్డి, నరసింహ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్యదర్శి రాకేష్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కర్ని, అనుగొండ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను కలిసి మాట్లాడారు. ఉపాధ్యాయుల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏవీఎన్ రెడ్డిని బలపరిచిందని పేర్కొన్నారు. దాదాపు 15 సంవత్సరాల పాటు ప్రభుత్వ లెక్చరర్ గా సేవలు అందించి విద్యారంగంపై సుదీర్ఘమైన అనుభవం కలిగిన ఏవిఎన్ రెడ్డిని గెలిపించడం వల్ల ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలపై దృష్టి సారిస్తారని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం, విద్య వ్యవస్థలో సమూల మార్పులు నాణ్యమైన విద్య కోసం, సామాజిక సేవకై అంకితమైన ఏవీఎన్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేశ్, రూప, అశోక్, వరలక్ష్మి రమేష్ పాల్గొన్నారు.

పత్తి మిల్లు దగ్ధం

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రమాదవశాత్తు పత్తి మిల్ లో ఒకసారిగా మంటలు వ్యాపించిన సంఘటన మండలంలోని తిప్రస్ పల్లి గ్రామ శివారులో ఉన్న పత్తి మిల్ లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన విరాలు ప్రకారం .. మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామ శివారులో ఉన్నా పత్తి మిల్ లో మధ్యాహ్నం ప్రమాదవశాత్తు ఒక్కసారిగా వ్యాపించాయి. విషయం తెలుసుకున్న యజమాని వెంటనే ఫైల్ స్టేషన్‌కు సమాచారం అందా చేశారు. ఫైర్ అగ్నిమాపక వాహనం వచ్చి అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సంఘటన స్థలానికి నారాయణపేట ఆర్డీఓ రామ చందర్ డీఎస్పీ సత్యనారాయణ, సీఐ సీతయ్య ,తాహసీల్దార్ తిరుపతి ,ఎస్సై రాములు పత్తి మిల్లును పరిశీలించారు. పత్తి మిల్లు దాదాపు 40 లక్షల ఆస్తి నష్టం జరిగినట్టు కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తాహసీల్దార్ తెలిపారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్లు మంజూరు చేయాలి

నవతెలంగాణ -కృష్ణ

వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్, ఇళ్ల స్థలాలను వెంటనే మంజూరు చేయాలని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని క్షీరలింగేశ్వర మఠం ఆవరణంలో కృష్ణ మండల నూతనంగా ఎన్నికైన విలేకరుల కమిటీ సభ్యులకు బీఎస్పీ పార్టీ నేతల ఆధ్వర్యంలో సభ్యులకు శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేస్తామని చెప్పి సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా మంజూరు చేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. తెలంగాణ రావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని అన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు నేరటి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి వై కృష్ణయ్యా, రవి, నియోజకవర్గం ఇంచార్జ్ పాలెం వెంకటయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కర్కు బసరాజ్ ఉపాధ్యక్షులు నరణి తిమప్ప తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ -మల్దకల్

మల్దకల్ మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని మల్దకల్ తాహసీల్దార్ హరికృష్ణ,ఎంపీపీ రాజారెడ్డికి వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ మల్దకల్ మండలంలో వివిధ దినపత్రికలలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న ఇల్లు స్థలాలు లేకపోవడం పట్ల తీవ్ర ఇబ్బందులు నెలకొన్నాయన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ,డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని తెలిపిన విషయం ప్రకారం. ప్రభుత్వం నుంచి ఇళ్ల స్థలాలు మంజూరు చేయించి జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. ఇళ్ల స్థలాలు కేటాయించడంతోపాటు ఇంటి నిర్మాణానికి తగు ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్ గారితో చర్చించి సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన తాహసీల్దార్ జర్నలిస్టుల ఇళ్లస్థలాలకై జిల్లా కలెక్టర్ తో చర్చించి స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల వర్కింగ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షుడు వీరయ్య, సలహాదారు ముకుందరావు, అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, జర్నలిస్ట్ సంఘం సభ్యులు దామల లక్ష్మీనారాయణ, గోవర్ధన్ గౌడ్, శ్యాంసుందర్, మురళీధర్ గౌడ్, భీమ రాయుడు, ఎస్. వెంకటేష్, మనోహర్, సత్యన్న, ఓబులేసు, నవీన్ కుమార్ రెడ్డి, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

మహనీయుని ఆశయలను ప్రజలకు వివరించాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని బడుగు బలహీన వర్గాల చేసిన కృషిని ఆశయాలను ప్రజలకు వివరించాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని దళిత ప్రజాసంఘాల నాయకులు వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు ప్రత్యేక సమావేశం గురువారం నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు శ్రీనివాస్ బహదూర్ జోగు ప్రదీప్ దానం బాలరాజ్ కొత్త వెంకటేష్ సురేందర్ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని వర్గాల అణగారిన వర్గాల ఆర్థికంగా రాజకీయంగా ఎదిగేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన కుటుంబాన్ని త్యాగం చేసిన మహనీయుడు అని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలోనే తిమ్మాజిపేట మండలానికి ఒక ప్రత్యేక స్థానం ఉందని గత తెలంగాణ ఉద్యమంలో గాని ప్రజాసంఘాల ఉద్యమంలో గాని ఏ ఉద్యమం తీసుకున్న తిమ్మాజిపేట ప్రజాసంఘాల నాయకులు ముందు వరుసలో ఉన్నారని అన్నారు. ఏప్రిల్ నెలలో మహనీయుల జయంతులు ఉన్నాయని ఏప్రిల్ 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉన్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతోపాటు ఉత్తర వర్గాలలోని కలిసొచ్చే నాయకులను కలుపుకొని ఆ మహనీయుని జయంతి నిర్వహించడంలో తిమ్మాజిపేట మండలం ఉమ్మడి జిల్లాకు ఆదర్శంగా నిలిచేలా నిర్వహించాలని వక్తలు నిర్ణయించారు. ఆయా గ్రామాలలో అంబేద్కర్ సంఘాల సభ్యులు దళిత సంఘాల నాయకులు సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల నాయకులు జగన్ రాజ్ దేవస్వామి కాళ్ళ రాజు రమాకాంత్ మాధవులు విష్ణు, మల్లేష్, శివ, బెన్నీ పలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

పెంచిన ధరలను తగ్గించాలి



ధరూర్‌లో..

నవతెలంగాణ - ధరూర్

సామాన్యుడిపై భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)తీవ్రంగా ఖండించింది. గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రోడ్డు పైన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా కార్యదర్శి నర్మద మాట్లా డుతూ సిలిండర్ పై రూ.50లను, కమ ర్షియల్ సిలిండర్ పై పెంచిన రూ.350లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నగదు బదిలీ పేరుతో ప్రజలను మోసం చేసి, పేద,మధ్యతరగతి ప్రజలు మోయలేని విధంగాగ్యాస్ , నిత్యవసర సరుకుల ధరలు ప్రభుత్వం పెంచడంతో మారుమూల గ్రామాల ప్రజలు సిలిండర్లను వాడడం మానేసి, కట్టెల పొయ్యితో జీవనం మొదలుపెట్టారన్నారు. ధరలు పెంచడం వల్ల ప్రజలు, ముఖ్యంగా మహిళల జీవితాలు మరింత దుర్భరంగా మారే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలు వెనక్కి తీసుకోవాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జిల్లా కమిటీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఎమిలమ్మ , లక్ష్మి షాహిన్, శోభరాణి , సువర్ణ, ఇద్దమ్మ బిసమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలంపూర్ : పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్ లో గ్యాస్ సిలిండర్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీ. రాజు, మండల కార్యదర్శి బీ.నరసింహ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన వెంటనే సిలిండర్ ధరలు పెంచడం ఆనవాయితీగా మారిందని, దీన్ని ప్రజలు ఖండించాలని అన్నారు. ఒకపక్క ప్రజలు అధిక ధరలతో అల్లాడుతుంటే నరేంద్ర మోడీ ప్రభుత్వం సంవత్సరంలో 4, 5సార్లు సిలిండర్ ధరలు పెంచడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉండవల్లి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్యాస్ సిలిండర్ ధరలను పెంచుతూ సామాన్యులకు భారంగా మోపుతున్నాయని విమర్శించారు. బుధవారం మానవపాడు మండల కేంద్రంలోని సీపీఎం కమిటీ సభ్యులతో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గృహవినియోదారులు ఉపయోగించే గ్యాస్ సిలిండర్‌పై రూ.50లు వాణిజ్య వినియోగదారుడు ఉపయోగించే సిలిండర్ పై రూ.360లు పెంచి ప్రజలపై పెను భారం మోపిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రాకముందు సిలిండర్ ధర రూ.400 రూపాయలు ఉండేదని, అధికారం వచ్చిన తర్వాత రూ.700లు 8 ఏళ్ల కాలంలో పెంచారని పేర్కొన్నారు. ఇతర నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే మునిగే నక్క పైతాటికాయ పడిన చందంగా మారిందని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సినిమా ఆంజనేయులు , దుబ్బన్న , మద్దిలేటి , ఆంజనేయులు , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర గ్యాస్ సిలిండర్ రోడ్డుపై పెట్టి నిరాసన వ్యక్తం చేసి ధర్నా నిర్వహించారు. ఈ


నర్వలో..


ఉండవల్లిలో..

సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తాహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, ఊట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి ,సింగల్ విండో అధ్యక్షుడు బాల్ రెడ్డి, ఊట్కూర్ ఉప సర్పంచ్ హిబా ద్ తు ల్ రహమాన్ ,బీఆర్ఎస్ నాయకులు శివరామరాజు ,జమీర్ అలీ, నాసిర్ ఖాన్ , జగదీష్ గౌడ్, తరుణ్ రెడ్డి , కల్వాల్ సామి, గోపాల్ రెడ్డి , శంకర్ రెడ్డి ,హనుమంతు , సమృద్ధి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నర్వ : పెంచిన గ్యాస్ ధరను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు అధిష్టానం పిలుపు మేరకు.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిరసనలు వ్యక్తం చేశారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలీలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి ఖాళీ సిలిండర్‌లతో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మోడీ దిష్టిబొమ్మను చౌరస్తాలో దహనం చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, యూత్ మండల నాయకులు రామన్‌గౌడ్, ఎంపీపీ జయారాములు, వైస్ ఎంపీపీ వీణావతి, బీఆర్ఎస్ మండల నాయకులు వెంకటేశ్వరరావు,దండు అయ్యప్ప, శేఖర్ యాదవ్, ఆయా గ్రామాల సర్పంచులు కరుణాకర్ రెడ్డి, శివన్న, యువ నాయకులు, జనార్ధన్, నరసింహ, రాము గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీల అందోళన



నవతెలంగాణ- నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలో గురువారం అంగన్వాడీలు ఎర్రజెండాలతో పురవీధుల గుండా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు సిఐటియు ఆధ్వర్యంలో మునిసిపల్ పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకటరామిరెడ్డి, బలరాం మాట్లాడుతూ అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును బేఖాతర్ చేస్తున్నాయని విమర్శించారు. ఐసిడిఎస్ ను ప్రైవేటు పరం చేసే ప్రయత్నాలు మానుకోవాలని విమర్శించారు. ప్రభుత్వాల అధ్యక్షులు శశికళ జిల్లా ప్రధాన కార్యదర్శి మంజుల మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు సేవలిందిస్తున్న ఐసిడిఎస్ ను ప్రవేట్కరించాలని కుట్ర పన్నుతున్నారు అని విమర్శించారు. అంగన్వాడీ కేంద్రాల ఉనికికే ప్రమాదంలో ఉన్న నూతన విద్య విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అనేక సేవలు అందిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వకుండా వెట్టిచాకరికి గురి చేస్తున్నారని అన్నారు 60 సంవత్సరాల పాటు పని చేసిన అంగన్వాడీలకు రూపాయలు లేకున్నా వట్టి చేతులతో రిటర్మెంట్ అయి ఇంటికి పోల్చిన దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2018లో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు ఇప్పటివరకు ఇవ్వకపోవడం శోచనీయమని అన్నారు. అంగన్వాడి వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యల పట్ల స్పందించకుండా చూసి చూడనట్లుగా గుడ్డిగా వ్యవహరిస్తే ఈ ప్రభుత్వాలకు రాబోవు రోజులను తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జోషి, జిల్లాలోని వివిధ మండలాల గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు..



ధరూర్ : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు మరియు హెల్పర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు తోపాటు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఏమేలమ్మ డిమాండ్ చేశారు. మూడు రోజుల సమ్మెలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట టెంట్ వేసుకొని సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ ,రిటర్మెంట్, ప్రమాద ఆరోగ్య భీమా తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. అంగన్వాడీల పని భారం పెరిగిందని ,రకరకాల యాపులతో విపరీతమైన పని చేస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఐసీడీఎస్‌ను పరిరక్షించాలని, పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలనికోరారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ నర్మదా మద్దతు తెలిపారు. కార్యక్రమంలో రేణుక ,మోహనమ్మ , సలోమి, ఫరీదా, సుమిత్ర , ఆదిలక్ష్మి , సీతమ్మ , ఈశ్వరి, యాస్మినా బేగంతదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ

నవ తెలంగాణ- మక్తల్

మక్తల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ , పెన్నులు పంపిణీలో భాగంగా గురువారం మక్తల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం 10వేల ప్యాడ్స్ ,పెన్నులు పంపిణీ చేశామన్నారు, ఇటీవలే పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ బుక్స్ పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు ప్రైవేట్‌లో చదివే విద్యార్థులకు ధీటుగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించాలన్నారు. కన్న తల్లిదండ్రులకు పాఠాలు బోధించిన గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. అనంతరం విద్యార్థులు కాలేజీ అధ్యాపక బృందం వర్కటం జగన్నాథ్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీధర చారి, లెక్చరర్స్ ఉషారాణి, సత్యనారాయణ, బీ. విజయలక్ష్మి, సాబన్న, వెంకటేశ్వర్ రాజు, శ్రీనాథ్ దశరథ్, శ్రీనివాసరావు జగదీష్, పుష్పలత, విజయలక్ష్మి, దస్తగిరి, కహకాశి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలకు డబుల్ బెడ్రూం ఇవ్వాలి

నవ తెలంగాణ-నారాయణపేటటౌన్

పేట పట్టణానికి చెందిన మైనార్టీ కాలనీ వాసులకు మరియు వల్లం పల్లి గ్రామ శివారు, చిట్టెం నర్సిరెడ్డి కాలనీవాసులు, మైనార్టీ కాలనీవాసులకు అదే స్థలంలో వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజా పంత జిల్లా కార్యదర్శి బీ రాము డిమాండ్ చేశారు. పేట జిల్లాలో ఉన్న మైనార్టీ కాలనీ లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ నిర్మించి ఇవ్వాలని అన్నారు. గురువారం తలపెట్టిన చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం మార్కండేయ దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభించినట్లు తెలిపారు. సర్వే నంబర్ 67 లో నాడు అతి తక్కువ ధరకు భూములను సేకరించి నేడు అదే భూములను అభివృద్ధి పేరుతో జప్తు చేసుకోవాలని ప్రస్తుత ప్రభుత్వ అధికారులు చేయడం దారుణమని అన్నారు. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న ఉట్కూర్ మండలం వలంపల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 67, 48 లో 858 మంది లబ్ధిదారులకు అదే స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఉధృతంగా మారిందని అన్నారు. పోలీసులకు నాయకులకు లబ్ధిదారులకు తోపులాటలో కొంతమంది మహిళలు కింద పడిపోయారని వారికి స్వల్పంగా గాయాలయాన్ని అన్నారు. ర్యాలీగా వెళుతున్న నాయకులని పోలీసులు అరెస్టు చేశారని, అనంతరం వారిని విడుదల చేయాలని అంబేద్కర్ చౌరస్తాలో గంట పాటు రాస్తారోకో



నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విడుదల చేసినట్లు తెలిపారు. విడుదల అనంతరం రాస్తారోకోను విరమించినట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు హైకోర్టు తీర్పును దిక్కరించి లబ్ధిదారులను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని కోర్టు ఆదేశాలను గౌరవించాల్సిన అధికారులే ధిక్కరిస్తే అందుకు అర్థం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజా పంతా పార్టీ పట్టణ నాయకులు కే. నారాయణ, మైనార్టీ కాలనీ సాధన సమితి అధ్యక్షులు సాదిక్, ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు సలీం, మన్సూర్, దేవేందర్, నర్సింగ్, రావు ,ముని బేగం, నాగమ్మ, పద్మమ్మ, పార్టీ నాయకులు కే కాశీనాథ్, బి నరసింహ, కిరణ్, ప్రశాంత్ ,హాజీ, అంజి, రమేష్ బాబు ,సలీం సాయి, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర సభల పోస్టర్ విడుదల

నవతెలంగాణ -మల్దకల్

గద్వాల జిల్లా హరిత టూరిజం హెూటల్ నందు ఈ నెల 9వ తేదీన జరిగే దళిత జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర మహా సభల పోస్టర్లను గురువారం మల్దకల్ మండల జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ రాజారెడ్డిలు వేర్వేరుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా దళిత జర్నలిస్టుల ఫోరం జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు వెంకటన్న మాట్లాడుతూ మొదటి సారి గద్వాల జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున దళిత జర్నలిస్టులందరు కలిసి మహా సభలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ సభలకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టులు అందరు హాజరు కావడం జరుగుతుందని, కావున ఇట్టి సభలకు తప్పకుండా హాజరుకావాలని జెడ్పీటీసీ, ఎంపీపీలను ఆయన ప్రత్యేకంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో దళిత జర్నలిస్టులు శాంతిరాజు, చిన్న కిష్టన్న,బిజ్వారం తిరుమలేష్, రజనీకాంత్,సుగంధర్ నాథ్,సత్యం పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలించిన ఎంపీడీవో చెన్నయ్య

నవతెలంగాణ- గట్టు

మండలంలోని ఆరగిద్ద గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఎంపీడీవో చెన్నయ్య గురువారం పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు ఎండిపోకుండా నీళ్ల పోయాలని, మొక్కలు మంచిగా పెంచాలని సూచించారు. అసలే వేసవికాలం అయినందున నీళు ఎక్కువగా పోయాలని సూచించారు.

కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ - గట్టు

మండలంంలోని బొయిలగూడ గ్రామంలోని గురువారం కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించడానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ శశికుమార్ పాల్గొని కంటివెలుగును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు కంటి పరీక్ష చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ తిమ్మప్ప ,హెల్త్ సుప్రవైజర్ మక్సుదు ,ఏఎన్ఎం తాయేరియా , నరేష్ , స్వర్ణ లత , ఈశ్వరమ్మ ,ఆశాలు పాల్గొన్నారు.

పెండింగ్ ఈ- చలాన్లు చెల్లించండి

- ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్

నవతెలంగాణ- ధరూర్

వాహనదారుడు నిబంధనలు పాటించకపోవడంతో ఈ-చలా నా ద్వారా జరిమానా విధించామని, అలాంటి జరిమానాలు తక్షణమే చెల్లించాలని గద్వాల పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ వాహనదారులకు సూచించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ విజయ్ భాస్కర్ మాట్లాడుతూ... సుదీర్ఘకాలంగా జరిమానాలు చెల్లించని వారు వెంటనే చెల్లించాలని గద్వాల ట్రాఫిక్ ఎస్సై అన్నారు.హాస్పిటల్, ఎమర్జెన్సీ సమయంలో పోలీస్ వారికి పట్టుబడినప్పుడు ఇబ్బంది పడకుండా వాహనదారులు ఎప్పటికప్పుడు మీ వాహనం యొక్క చలాన్లు క్లియర్ చేసుకోవాలని పేర్కొన్నారు. చెల్లింపునకు గూగుల్‌పే, ఫోన్‌పే, పేటీఎం, ఆన్‌లైన్, మీసేవలను ఉపయోగించుకుని చెల్లించాలన్నారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, కారు డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించి నడపాలని, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



ఊట్కూర్ : గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని , రోజుకు 100 మంది పైగా కూలీలు పనులకు హాజరుకావాలని డీఆర్డీఓ గోపాల్ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని పులి మామిడి, బిజ్వా ర్ గ్రామాలలో జరుగుతున్న ఉపాధి పనులు, నర్సరీలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ త్వరగా పనికి వెళ్లి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనులు చేయాలని సూచించారు. రోజుకు 250 కూలీలు డబ్బులు గిట్టుబాటు అయ్యే విధంగా పనులు కల్పించాలని అధికారులకు సూచించారు. బిజ్వార్ గ్రామంలో జరుగుతున్న కాల్వ పనిని పరిశీలించి సరిగ్గా పనులు చేయాలని వర్షాకాలంలో చాలా ఉపయోగకరంగా ఉండే విధంగా కాల్వ పని చేయాలని అన్నారు. ఎంపీడీవో కాళప్ప , వివిధ గ్రామాల సర్పంచులు సూరయ్య గౌడ్ , సావిత్రమ్మ , ఏపీఓ ఎల్లయ్య , ఈసీ శ్రీనివాస్ , టెక్నికల్ అసిస్టెంట్ శివ, ఫీల్డ్ అసిస్టెంట్లు , పంచాయతీ కార్యదర్శులు, కూలీలు పాల్గొన్నారు.

కంటి వెలుగు దేశానికే ఆదర్శం

ధరూర్ : గద్వాల పట్టణంలోని 27 వార్డులోని నేతాజీ స్కూల్ లో ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ , వైస్ చైర్మన్ బాబర్, కమిషనర్ నర్సింహా , కౌన్సిలర్ మురళి ప్రారంభించారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వార్డ్ కౌన్సిలర్ కంటి పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు ఉచితంగా మందులు, కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఉంచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ స్వదినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు వడ్డేకృష్ణ ,వీరేష్, వెంకటేష్ ,అల్తాఫ్ ,భాస్కర్ ,వీరన్న ,యూత్ సభ్యులు , వివిధ శాఖల జిల్లా అధికారులు , వైద్యులు , వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌పీని కలిసిన బీఎస్పీ అధ్యక్షుడు

నర్వ : అలంపూర్‌లో నిర్వహించిన పాదయాత్రలో బీఎస్పీ చీఫ్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను బీఎస్పీ మక్తల్ నియోజకర్గ అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాసులు కలిశారు. మక్తల్ నియోజక వర్గం లో పార్టీ బలోపేతం, కమిటీల ఏర్పాటు, సమస్యలు, స్థితిగతులను, తదితర వాటిని వివరించారు. ఈయన వెంబడి ఆయా గ్రామాల బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

మానవత విలువలను పెంపొందించాలి

కందనూలు : మానవత విలువలను పెంపొందించాలని సామాజిక ఉద్యమ కారుడు ధర్మరాజు అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని సిఐ కార్యాలయంలో కులాంతర వివాహం చేస్తుకున్న జంట రక్షణ కల్పించమని వినతిపత్రం ఇచ్చారు...అనంతరం సిఐ కార్యాలయం లో దంపతులు దండలు మార్చుకున్నారు. .ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ .... భారత దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సహనం,శాంతి, ప్రేమ కలిగి ఉన్న స్వాతంత్ర్య భారతదేశం మనది.... కుల మత జాతి తేడాలు లేకుండా భారతీయులం మనం అందరం ఒక్కటే అని తెలిపారు... ఈ సమాజంలో ఇలాంటి కులంతార వివహాలను ప్రభుత్వం ప్రోత్సాహించి ,ఆదర్శంగా నిలువాలన్నారు. ,మానవత విలువలను పెంపొందించాలని తెలిపారు.ఆ జంట కొత్త నవీన్ ,నావ నాగ జ్యోతి సిర్సవాడ గ్రామం తాడూర్ మండలం ఆశ్వాదించారు..వాళ్ళకు ప్రభుత్వ పరంగా వచ్చే వనరులను అందే విధంగా అందేతట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చాడు ,ప్రస్తుతం కొంత ఆర్థిక సహాయం చేసాడు.ఈయొక్క కార్యక్రమంలో సామాజిక ఉద్యమ కారుడు కవి ఎదిరెపల్లి కాశన్న ,మరియు దళిత నాయకులు జెన్ని మల్లేష్,పులిజాల శ్రీశైలం,అగపు శివ పి.సంతు బారు ప్రశాంతు కొత్త పరుశరాం ,రాఘువేంద్రర్ పాల్గొన్నారు.

దళిత మహిళపై అక్రమకేసులను ఎత్తివేయాలి

మరికల్ : దళిత మహిళపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు తెలిపారు. మండలం చిత్తనూరు గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని కోరారు. మహిళలు, యువకులు అందరూ కలిసి 54 గ్రామాల గుండా 11 రోజుల పాదయాత్ర చేశారు. చిత్తనూరులో ప్రారంభమైన ఆ పాదయాత్ర చివరి రోజు 21-02-2023 న ఆత్మకూరులో వేలాది మందితో భారీ ర్యాలీ - బహిరంగ సభలు విజయ వంతంగా చేశామన్నారు.అంకిత భావాలను సహించలేని కంపెనీ యజమాన్యం కుట్రపూరితంగా తమ అనుచరులైన గ్రామ షాడో సర్పంచ్ రఘునాథ్ రెడ్డి, ఎంపీటీసీ దేవేందర్ రెడ్డి, రాజ వర్ధన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామేశ్వర్ రెడ్డి,సల్లుటి వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణా రెడ్డి, సురేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ కొండప్ప, శివరెడ్డి, దయాకర్‌రెడ్డి, నర్సిరెడ్డి తదితరులను ఉసి గోల్పడంతో వీరు పక్కా ప్రణాళికతో 25న ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో కల్లు దుకాణం, వైన్ షాపులను బందు చేశారు. కార్యక్రమాల్లో కే ఎన్ పి ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డి.చంద్ర శేఖర్, అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం వెంకట రాములు, జిల్లా కో కన్వీనర్ ఎం సుదర్శన్ ,ఎమ్మార్పీఎ జిల్లా కన్వీనర్ జి నాగేష్,,ఈరపాగ గోవిందు, కులఅసమానతల నిర్మూలన పోరాట సమితి,వనపర్తి జిల్లా కన్వీనర్,ఎండి.ఖలీల్,యాదగిరి,మహదేవ్, పాల్గొన్నారు.